సరస్వతీగ్రంథమండలి:
సంగీతానుబంధము: ౧

మంగళహారతులు

శ్రీమతి కొచ్చెర్లకోట వీరలక్ష్మమ్మ



పబ్లిషర్సు: అద్దేపల్లి అండ్ కో
సరస్వతీ పవర్ ప్రెస్
రాజమహేంద్రవరము

ఆయుర్వేద యోగ ముక్తావళి

గ్రంథకర్త — పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు.

ఇందులో, కషాయాలూ, చూర్ణాలూ, ఘృతాలూ, తైలాలూ, లేహ్యాలూ, కజ్జలిఔషధాలూ, వంటఔషధాలూ, ఆసవాలూ, అరిష్టాలూ వీటికి సంబంధించిన ముఖ్యయోగాలన్నీ కూర్చబడ్డాయి. ఒక్కొక్క ఔషధానికి విద్వద్వైద్యుల వాడుకలో వుండిన ఒక్కొక్క యోగమే పొందుపరచబడ్డది. శ్రీ శాస్త్రిగారు, తమ గంధర్వఫార్మసీలో ఔషధాలు తయారుచెయ్యడంలో 30 సంవత్సరాలుగా ఆర్జించిన అనుభవం అంతా యిందులో క్రోడీకరించారు. తెనుగుభాషలో, ఇంతవరకూ, ఇంత ఉపయోగకరమైన వైద్యగ్రంథం మరొకటి లేదు. శ్రీ శాస్త్రిగారి రచనామాధుర్యం తెలిసినవారికి వారి టీక ఎంత సులభంగానూ, ఎంత సరళంగానూ వుంటుందో వేరే చెప్పనక్కరలేదు. 800 పేజీల గ్రంథం, కాలికోబైండు. వెల 4—0—0 మాత్రమే.

వైద్యక పరిభాష

ఇదిన్నీ పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు రచించినదే. ఆయుర్వేదవైద్యానికి సంబంధించిన పరిభాషాపదాలు ఎన్నో ఇందులో చక్కగా వివరింపబడ్డాయి. ఇది చెంత ఉంచుకున్నవారు ఎలాంటి గొప్ప వైద్యగ్రంథం అయినా సులువుగా బోధపరుచుకోవచ్చు. ప్రతీ వైద్యునకూ ఇది మిక్కిలీ అగత్యమైనది. వెల 4—0—0 మాత్రమే.

సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి

గృహదహనం

శ్రీ శరచ్చంద్రచటర్జీ బంగాళీమూలం అనుసరించి, సాహిత్య శిరోమణి శ్రీ పిలకా గణపతిశాస్త్రిగారు ఆంధ్రీకరించిన నవల యిది. శరచ్చంద్రుని గొప్ప రచనలలో ఇదొకటి. ఎక్కడికక్కడే ఆవేశం కలిగించే ఘట్టాలిందులో ఎన్నో వున్నాయి. రెండు సంపుటాలు 4—0—0


విడిగా, ఒక్కొక్క సంపుటం 2—0—0

మా పుస్తకములు పేరుకల్గ అన్ని బుక్ షాపులలోను ఈ ధరలకు దొరుకును.

సరస్వతీ గ్రంథమండలి:
సంగీతానుబంధము: ౧

మంగళహారతులు

శ్రీమతి కొచ్చర్లకోట వీరలక్ష్మమ్మ



పబ్లిషర్సు: అడ్డేపల్లి అండుకో
సరస్వతీ పవర్ ప్రెస్
రాజమహేంద్రవరము

First Edition 19

అంకితము

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

Saraswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu
For Addepally & Co., Educational Publishers
Order No. 4640 / 1948

మనవి

ఆంధ్రసోదరీమణులారా !

యుగాంతరములందు ప్రజలు గొప్పగొప్ప యాగతపంబులను [illegible] బును కొనర్చి మోక్షము నొందుచుండిరి. కలియుగమునందు ప్రజలకు ఆయుర్బుద్ధి మనోబలము లల్పముగ నుండుటచే భగవన్నామోచ్చారణ మాత్రముననే మోక్షము లభించునని చెప్పుచుండిరి. అందుచే [illegible] నవవిధ మగు విష్ణుభక్తియందును ప్రవీణురాలను [illegible], కేవల మా సీతా రామచంద్రుల నామోచ్చారణ మొనరించుట [illegible] కారుణ్య [illegible] కరుణా కటాక్షమునను, [illegible] సద్గురు హస్తమునను, భక్తి [illegible] యుక్తముగ నే నాపరమాత్ము నారాధించు సమయమున [illegible] నా నోట పలికించిన భాషణములనే మాధురీరసభరితములుగా [illegible] సూక్తులను మంగళహారతుల నాపరబ్రహ్మస్వరూపుని [illegible] పుష్పములుగ సమర్పించుచుంటిని. ఇప్పటి [illegible] మంగళహారతు [illegible] వెలువడిన గ్రంథములలో [illegible] వినయమనే [illegible]. ఇవి వైరాగ్యముక్తి సాధనములగుట [illegible] శ్రోతల [illegible] కష్టమగుని [illegible] దీనిని [illegible]. మఱియు సీహారతులను [illegible] యథా [illegible] నాంధ్రసోదరీమణు లెల్లరు [illegible] నిందులకు శక్తి చాలని [illegible] రాజమహేంద్రవర [illegible] భాషా దేవి నారాధించువా [illegible] శ్రీ దేవపల్లి లక్ష్మణ స్వామి నాయుడు గారి కెత్తి [illegible] ని పాత్రము [illegible] ప్రకటించి [illegible] అందు లకు వారి కెంతయు కృతజ్ఞురాలను. భక్తియే ప్రధానముగా నెంచి రచియించిన యీ గ్రంథమునందలి [illegible] గణించి హంస క్షీరోదక న్యాయంబున గ్రహించి యానందింతురుగాక యని ప్రార్థించుచున్నాను.

పినపళ్ల
10 - 10 - 46

ఇట్లు
కొచ్చెర్లకోట వీరలక్ష్మమ్మ

మంగళహారతులు

(విషయసూచిక)

పుట

కేశవ నామావళి మంగళ హారతి.

మంగళహారతులు

1

శ్రీ గణపతి ప్రార్థన

(గైకొనుము హారతి గారి పాట) వరుస.

పల్లవి:— గైకొనుము - హారతి - గజానన

అనుపల్లవి:— కరుణించి - గైకొనుమా - కైలాసవాసా,

కాచికాపాడి - నీవుకరుణా - జూపుమా ॥గై॥

1. మూషకవాహన - మోదక హస్తా

మంగళహారతి - సంతసముతో గైకొనుమా

2. వాసిగ పిలచిన - ప్రతిముఖమున - వరలాడు ముంగిటి -

వర విఘ్నేశ్వర ॥గై॥

విఘ్న నివారణ - యిభరాజముఖా -

వీరశక్తి సంయుత - పార్వతీసుతా ॥ ॥గై॥

2

శ్రీ సరస్వతీ ప్రార్థన

(ఆహా యిదేమది అన్యాయ్యమైనది) వరుస.

ప॥ జయహారతీయిదే - వాణీసరస్వతీ,

అ॥ జనని - నీపదంబునదా - సేవయొనరుగుమా ॥జ॥

1. లోకపావనీ - ముల్లోక మోహినీ

శారదాంబ - నిన్ను - నేను - సన్నుతింపనా ॥జ॥

2. కమలాసనుని రాణి - కరుణించి బ్రోవుమా,

పుష్పములతో పూజసేతు - పుస్తకపాణీ ॥జ॥

3. వీణావినోదినీ - వినయానందరక్షిణీ,
నిరతలక్ష్మీసన్నుత - శ్రీ - భారతీసతీ ||మం||

3

శ్రీ ఆంజనేయ ప్రార్థన

(చిన్నికృష్ణ - చిన్నికృష్ణ - వన్నెలకృష్ణ) వలె.

ప|| హారతిగైకొను - హారతిగైకొను - హారతిగైకొనుమా శ్రీ

అ|| ఆంజనేయా - వేగముగను - పన్నార్చింపు || ||హా||

1. దీనుల మము బ్రోచుటకు - దిక్కు నీవంటి
కరుణించుము - సుగుణాకర - నిన్ కావియుం
టిమా - దీనదయాళుడ - దివ్యస్వభావుడ ||హా||

2. వారధి లంఘించినవే - వానరశ్రేష్ఠా
జానకిజాడ జూసినవే - జయముగాంచితివి
హరిభక్తుడ వీవే - పరమభక్తుడ వీవే ||హా||

3. వందనమిదె గైకొనుమా - వాయునందనా
తారకనామప్రియుడ - దయజూపుము
వేగా - దరిజేర్చుము - తండ్రీ ||హా||

4. తల్లి తండ్రివి - దాత దైవము
దయగలవాడ - నీదాసులకు నిరతమ్ముగ
దరిశనమిచ్చి - దయతోను బ్రోవుమా ||హా||

4

(పదివేలందరు వచ్చిరి - వయ్యారముగను) వలె.

ప|| నీపాదములకు మంగళం - నీ నామమునో హర - నీపాదములకు మంగళం

అ|| పరమపురుష - దయాసింధో - పతితపావన శుభకర -

భక్తితో పరమాత్మ - నీవని - భరతుడు - పట్టిసేవించిన ||సీ||

1. ఆనంద మోహన - ఆశ్రితపాలనా - అచ్యుతా
అనంతరూప - అహల్యను - రక్షించిన ||సీ||

2. భావదీయపాదముల్ - భక్తితో సేవించెదన్
భక్తవత్సల - భాను తేజా - పవనసుతుడు బట్టిన ||సీ||

3. రఘుకులావంశోద్భవా - రావణసంహారకా
పితృవాక్యము సమ్మతించి - పత్నితో కానలకు నడచిన ||సీ||

4. గరుడగమనా శ్రీధరా - కలుషసంహారకా
భూమి మూడడుగులడిగి - బలిని పాతాళంబు కణచిన ||సీ||

5. మంగళస్వరూపక - మానవాన యుత
విశ్వపాలక - వితరణాగుణ - వీరలక్ష్మి మదిని నమ్మిన ||సీ||

5

(శ్రీగో - పాలా - పాహి ముకుంద కృష్ణ - పాహి) వరు.

ప|| శ్రీ - రామ - చంద్రా - మంగాళ - హారతి దే
అ|| మంగా - ళ - హారతి దే - మాధవ రామ గొనుమా ||శ్రీ||

1. శ్రీలక్ష్మి - హృదయలోలా - శృంగార మోహన రామా
కరుణించుమా - కర్పూరహారతి దే ||శ్రీ||

2. రఘువం - శోద్ధారా - రావణసంహారా
రాజీవలోచన రామా - రత్నాలహారతి దే ||శ్రీ||

3. అమితావిక్రమాయ - ఆనందసద్గుణమూర్తి
అగ్రజాయ - రామా - హారతి యిదె గైకొనుమా ||శ్రీ||

4. విజయవరిపాలా - వీరలక్ష్మిసన్నుత రామా
విజయాజయలక్ష్మితో - విజయహారతి దె గొనుమా ||శ్రీ||

6

(సావేరిరాగము — త్రిపుటతాళము) వరి.

ప॥ హారతీ - గైకొనుమా - కోదండరామా జానకీరామా

అ॥ అతివ సీతమ్మతో - లక్ష్మణతో - హనుమంతులతో ॥హా॥

1. కౌస్తుభమణిహార - కోటిమన్మథాకార
కరుణార్ద్రహృదయము నీ - కథలెన్నో వినుము
గజరాజవరదహేలా - కరుణాక్రందనము వేగా ॥హా॥

2. సర్వేశ్వరా విజయ - సకలలోకసంచార
సత్యమంగళనావ - నీ పాదాలే గతి
నీసేవ కొనగుమా - నీలవర్ణ హరీ ॥హా॥

3. వైకుంఠపురవాస - వందనము ఇదె గొనుమా
విజయాంబరాధర - వీరలక్ష్మీహృదయవాస - చిద్విలాసా ॥హా॥

7

(రామనామస్మరణామృతపానమే కామితఫలదాయకమేగా) వరి.

ప॥ నీలవర్ణ శ్రీరఘురామ - నీకు - నిత్యమంగళహారతి దే

అ॥ పరమదయాకర - పతితోద్ధార - పత్నిసీతతో గైకొనుమా ॥నీ॥

1. సదయహృదయము నిను - మదిని నమ్మితిని సత్కృపతో నాపై
జూపుమయా
దేవదేవ రామా - దీనరక్షకా - దివ్యహారతీ - ఇదె గొనుమా ॥నీ॥

2. అండజవాహన - ఆశ్రితరక్షక - అయోధ్యపురిపాలా
మంగళరూపక - మానసనాయక - మంగళ - మొసగి
బ్రోవుమయా ॥నీ॥

3. తారకనామ - తాపసపోష - ధరణీపతి - సీతారామా,
విజయము లొసగుమా - వీరలక్ష్మికి విజయహారతీ -
ఇదెగొనుమా ॥నీ॥

8

(పరిమళ రంగపతే—మాం—పాలయ) వలె.

ప॥ మంగళా - హార - తీ - దే - మారా - ములకూ

అ॥ మంగళాహారతి దే - మా రఘువంశజునకూ ॥మం॥

1. మునియాగమును గాచి - మునిపత్నిని బ్రోచి
కరుణాత్మునకు మా - కళ్యాణరాములకూ ॥మం॥

2. శివధనుస్సును ద్రుంచి - జనకుని మెప్పించి
సీతను పెండ్లాడిన మా - శ్రీరామచంద్రులకూ ॥మం॥

3. వాలిని వధియించి - వనచర రాజ్యంబు
సుగ్రీవు కొసగిన మా - సుగుణాకరునకూ ॥మం॥

4. అనిలతనయునకు - అభయము నొసంగిన
ఆది అంతములులేని మా - ఆనందరూపునకూ ॥మం॥

5. సీతకొరకు ఆ - సేతువు బంధించి
జయముగొన్న మా - జగదుద్ధారునకూ ॥మం॥

6. పితృవాక్యము పాలించి - పురము కేతెంచిన
పరమాత్మ రాములకు - పతి సీతమ్మకూ ॥మం॥

7. రామదాసు నిల - రక్షించిన మా
రఘురామచంద్రునకు - రాక్షసహరునకూ ॥మం॥

8. భద్రాద్రిపురవాసుడు - పరమమంగళమూర్తి
భవ్యస్వభావుడు - వీరలక్ష్మీసమేతునకూ ॥మం॥

9

(అంతు-లాడ-నేగ-రారా- బాలగోపాలకృష్ణ) వలె.

ప॥ హారతిదె - శ్రీకౌసుమా - రామా - కోదండరామా

అ॥ అతివా సీతమ్మతో లక్ష్మణ - హనుమంతులతో ॥హా॥

1. తాపసరక్షక - తాటకాసంహార
మారీచసుబాహుల మద - మడంచినరామా ||హ||
2. రఘువంశ భూషణ - రక్షించు రాజువు
రాతి నాతిగ జేసి - ఖ్యాతిసందిన రామా ||హ||
3. జనకపుత్రిని పెండ్లాడి - జయజయధ్వనులతో
అయోధ్యకు తెచ్చిన - ఆనందరఘురామా ||హ||
4. సాకేతపురనివాస - సాధుహృదయనివాస
వీరలక్ష్మీసన్నుత - విజయలక్ష్మితో రామా ||హ||

10

(శ్రీవినాయక కాప్రభో నమో నమో నమో) వలె.

ప|| స్వీకరింపుము హారతి - సీతామనోహార
అ|| సీతామనోహార - శృంగార శ్రీహరీ ||స్వీ||
1. తుంబురగానవిలోలా - తులసి - వన - మాలీ
నారదాదిసన్నుత - నగుమోమునకు హరీ ||స్వీ||
2. గరుడగమన - కలుషహరణ - గజరాజపాలనా
గౌతమసతి నేలిన - కరుణానిధే హరీ ||స్వీ||
3. చంద్రవదన - శాంత - దాంత - సద్గుణావనా
పన్నగశాయి మము - పాలింపుమా హరీ ||స్వీ||
4. భద్రాచలపురనివాస - పావనమూర్తి
వీరలక్ష్మీసన్నుత - వినుకరుణా - హరీ ||స్వీ||

11

(పాహిమాం వరగుణశీలా యనిపిలిచిన పలుకవదేలా) వలె.

ప|| జనకాత్మజాప్రియ రామా - జయహారతి యిదె గైకొనుమా
అ|| నారదవందితచరణా - నవమన్మథాకార

దశరథనందన రామా - దయతోడ గైకొనవేగా ||ద||

1. ఆది - అంతములేని - అప్రమేయుండవానీ
అచ్యుత మాధవ రామా - ఆనందసద్గుణమూర్తి - ఆదరించి హారతిగొనుమా ||ద||

2. తులసిదాసపోషా - తుంబురగానవిలోలా - సీతాప్రాణలోలా
శృంగారమోహనరామా - స్వీకరింపు హారతి వేగా ||ద||

3. పరమాత్మ - పన్నగశాయి - పాలింపు దశావతార
వీరలక్ష్మీసన్నుత రామా - విజయలక్ష్మితో హారతిగొనుమా ||ద||

12

(హారతి యిచ్చేరే అంబ సావిత్రికి) వలె.

ప|| మంగళహారతి దే - మాధవ - రాములకు
అ|| మంగళధాముడకు - మహాలక్ష్మి సీతకు ||మం||

1. పచ్చలహారతి - పంకజనాభునకు
పాటాలు పాడుచు - భక్తితో యిచ్చెద ||మం||

2. రత్నాలహారతి - రాజీవనేత్రునకు
రత్నధాముడకు - రఘువంశచంద్రునకు ||మం||

3. ముత్యాలహారతి - మునిజనసన్నుతునకు
వీరలక్ష్మీసన్నుతునకు - విశ్వమోహనునకు ||మం||

13

(వాసుదేవా జాలిలేదా - వనమాలీ - శ్రీధరా) వలె.

ప|| కర్పూరంపుహారతి దే - గైకొనుము - శ్రీరామచంద్ర
అ|| కరుణాలోలా - సుగుణశీలా - సుందరా - సుకుమార ధీరా ||క||

1. బాలుడౌ ప్రహ్లాద ధ్రువులకు - ప్రార్థనతో - ప్రత్యక్షమైతివి

పరమపురుషా - భక్తపాలా - పన్నగశయన నీకు ||క||

2. శబరియెంగిలి - ఫలము చేకొని - దాసి పడపీ - శబరి గావగ వె
మేలొనంగిన వాడవని నీను - చాలగా మది నమ్మియుంటిని ||క||

3. విమలగుణసాంద్ర గోలా - విశ్వనాథాభరణా
విశ్వపాలా వీరలక్ష్మీ విన్నపం శాలి నీ బ్రోవుమా ||క||

14

(బంతులాడేము రారె - పద్మాభిరామా) వలె.

ప|| మంగళహారతి గైకొనరా - శ్రీరామా గొనుమా

అ|| శ్రీలక్ష్మీమనోహర - శ్రితజనమందార
చిన్మయరూప - శ్రీనివాసమూర్తి నీకు ||మం||

1. కారుణ్యసాగర కల్యాణరాముడా -
కమలబాంధవ హరీ - కనకాంబరధరా నీకు ||మం||

2. కౌసల్యవరపుత్ర - కమలపత్రనేత్ర
మారిమితో బ్రోవుమా - గుణమణివినుత నీకు ||మం||

3. నిత్య నిరామయ - నిర్మలానందమూర్తి
నిరుపమగాత్ర - నీలవర్ణ - రామా - నీకు ||మం||

4. విశ్వంబరాధర - విజయునరక్షకా
వీరలక్ష్మీసన్నుత - విజయలక్ష్మితో - రామ - నీకు ||మం||

15

(అహా - నా యీ పెండ్లికొమరుని ఎన్నాళ్ళకు వెదకితిరయా) వలె.

ప|| జయ - జయ - శ్రీరఘురామా - జయహారతి - దయతో గొనుమా

అ|| జయహారతి దయతో గొనుమా - జనకాత్మజ - జానకితో ||జ||

1. పద్మదళవిశాలలోచన - పరమాత్మ శ్రీకేశవా

పద్మాక్షీశ్వరహారతీ - శ్రీరామ సీతతో గైకొనుమా ||జ||
2. విశ్వమంత నిండియుంటివి - వీరాధివీరుండవై
వీరలక్ష్మీహృదయనివాసా - వేడ్కతో వే వేగామే ||జ||

15

(కాలహరణమేలరా హరే సీతారామ) వరె.

ప|| మంగళాహారతిదే - గొనుమా శ్రీ - రామ - కృష్ణా - జయ
అ|| మంగళాహారతిగొనుమా - మధురాపురీనివాసా ||మం||
1. తులసీదళంబులచే - శృంగారముగా పూజింతు
భవదీయపాదభక్తి - నిరతము నా కొసగుమయ్యా ||మం||
2. యాదవకులవంశతిలక - యశోదానందతనయ
యమునావిహార హరీ - వేల యీ జాలమేలా ||మం||
3. పద్మనాభాధారా - పరమ మంగళమూర్తి
తుంబురగానవిలోలా - సుందరసుగుణాలంకారా ||మం||
4. సర్వేశ్వర సర్వాధార - శరణాగతవత్సలాయ
సత్యధర్మవిక్రమాయ - వీరలక్ష్మీసన్నుత హరీ ||మం||

16

(రాజ - గోపాలా - జాలమేలా) వరె.

ప|| రఘురామ - నీకిదే - హారతీ
అ|| రమణిసీతమ్మకు - రత్నాలహారతీ ||ర||
1. యాగసంరక్షణ - యోగిహృదయవాస
తాటకసంహార - తపసీవేషధారీ
దయతో నను బ్రోవుమా - ధరణీజనావనా ||ర||

2. జగన్మోహన - జగదాత్మ వ్యాపిని
జయ రఘురామా - జలజోద్భవ సేవి
జనకాధిపబాలా - సీతాలక్ష్మీ సహిత ||ర||

17

(బంగారు లాదరాజే - బాలికామణిరో - ఇంతియక్కిణి నాతో) వలె.

ప|| హారతి - గైకొనవయా - అతి సీతతోడు
అ|| క్షీరాబ్ధిశయనా - శృంగార శ్రీరామా ||హా||
1. కోదండరామా నీ - కోమలపదములకు
కొనుమిదె - హారతి - కూరిమితో కృపజూడు ||హా||
2. రాక్షససంహార - రఘుకులవర్ధనా
శశిధరపూజిత - శరచాపధారీ ||హా||
3. వాలిని వధయించి - వనచరరాజ్యమెల్ల
సుగ్రీవు కొసగిన - సుగుణాభిరామ రామా ||హా||
4. భద్రాద్రినివాసా - వరనామ గళనామ
సీతాలక్ష్మీ సహిత - విజయలక్ష్మితోను ||హా||

18

(ఎవ్వరిగోరి - బాలులార - ఎటిగింపుమా - రాజితోను) వలె.

ప|| హారతి శ్రీ - గైకొనుమా - రామా కోదండరామా
అ|| అతి సీతా సహోదర - లక్ష్మణహనుమంతులతో ||హా||
1. పరమపురుష హరీ - ప్రాపుగోరి యుంటినిరా
భవదీయపాదభక్తి - ప్రేమతో నా కొసగుమా ||హా||
2. చంద్రవదనా - హరీ - చేపట్టి రక్షింపుమా
శాంతస్వరూపక నీ - చరణములే నమ్మితిని ||హా||

3. కోటిసూర్యప్రకాశ - కోదండరఘురామ
కోసలాధీశతనయ [illegible] - కో[illegible] హారి ॥హా॥
4. పక్షివాహనప్రియ - పన్నగశాయి శ్రీకరుణాకర
ప్రహ్లాదవరదా - భక్త[illegible] - పరిమళపుష్పహార ॥హా॥
5. వైకుంఠ శ్రీవాసక - వామన కల్పతరువ
వీరలక్ష్మీసన్నుత - విజయలక్ష్మితో గూడి ॥హా॥

19

(శ్రీరాగము - దేవాప్రభో - పాలయమాం) వలె.

ప॥ జయహారతిదే గొనుమా - జానకిలోలా
అ॥ కరుణాకరా - రాఘవా ॥జ॥
1. పరమపురుష - భక్తపాలన
సుందరాంగ - సుగుణభూషణ
ఆదిదేవా - అనంతరూప - అతివతోనుకూడి ॥జ॥
2. నీలవర్ణ - నిత్యమంగళ - సారసగాత్ర - సన్నుతాంగ
సత్యధర్మపరాయణా - సతతము నిను వేడుచుంటి ॥జ॥
3. విశ్వరూపక - విజయరఘుపతి - వినుత ఘనసౌందర్యలోలా
వీరలక్ష్మీహృదయవాస - విజయలక్ష్మితోనుగూడి ॥జ॥

20

(భవాని - భక్తపోషణీ - ముక్తిదాయనీ - శక్తిరూపిణీ) వలె.

ప॥ శ్రీరామా - జయహారతి - గొనుమా
అ॥ సీతామహాలక్ష్మితో - శృంగారమోహనా ॥శ్రీ॥
1. పరమపురుష - పావనచరిత - పన్నగశాయి - పరమాత్మ
కారుణ్యసాగర - కాంత శ్రీలక్ష్మితో - కరుణించుమా వేగ ॥శ్రీ॥

2. వసుప్రియాయ - వాసుదేవాయ - వందనమిదెగొనుమావనమాలీ
వైకుంఠనాయకా - వారధిబంధనా - [illegible]లక్ష్మీనుతా ॥శ్రీ॥
3. సరసిజనాభ - సర్వాధార - శాంతి[illegible] - స[illegible]
గజరాజపరిపాలా - కల్యాణరాఘవా - వీరలక్ష్మీసన్నుత ॥శ్రీ॥

21

(మధురాపురిలో చల్లనమ్మబోదు — దారివిడుముకృష్ణా) వలె.

ప॥ జయ - జయ - రఘుకుల - జగదభిరామా
అ॥ జయ - జయ - హారతి - జగదాధారా ॥జ॥
1. సనకసనందన - సన్మునివందిత
కోదండరామా - కొనుమిదే - హారతిదే ॥జ॥
2. తాటకిమర్దనా - తాపసరక్షణ - దశరథపుత్ర
పరమపవిత్రా - పాలింపుముకా - పావననామా ॥జ॥
3. పద్మపత్రవిశాలలోచన - పక్షీంద్రవాహనా
పరమాత్మమురారి - పచ్చకర్పూర పరిమళహారతి ॥జ॥
4. మునిమానసవిహార - మురళీమోహనా
వైకుంఠవాసా - వటపత్రశాయీ - వనమాలాధర
కరుణాసాగర ॥జ॥
5. దీనబాంధవా - పార్థసారథీ - దివ్యాంబరధర
దీపహారతిదే - దేవాదిదేవా - వీరలక్ష్మీనుతా ॥జ॥

22

(మునీంద్ర — వీరహో — తెలుపుమా) వలె.

ప॥ హారతిగైకొనుమా - సీతాపతే
అ॥ శ్రితజనపాలన - శ్రీనివాసమూర్తీ ॥హా॥

1. మానినీమణి - సీతాంగనతో - మారసుందర - నుతు
మారశరీరా - మాధవ శ్రీధర - మంగళరూపా ||హా||

2. కర్పూరహారతి - కమలనాభవిభో - కౌస్తుభమణిమయ
కనకాంబరధర - కనికరముంచి - కరుణాప్తవేగ ||హా||

3. మోహినీవేష - మోక్షప్రదాయక - శ్రీకాంక్షచునుండెటిని
మునిజనపూజిత - నాదమునసీతతో - మురియుచు- ముత్యాల ||హా||

4. విశ్వంభరధర - విమలగుణాకర - విజయలక్ష్మితో
వేదాంతవేద్య - వేదకోటి - వీరలక్ష్మియిచ్చే ||హా||

23

(బాలకావే- ప్రాణనీవు- బాలమోహిని- జాడమా) వలె.

ప|| హారతీగొను - రామచంద్రా - అంబుజదళలోచనా
అ|| హారతీ జయ - హారతీశుభ - అతివసీతతో గైకొనుమా ||హా||

1. నిరుపమాన సౌందర్యమూర్తి - నిత్యమంగళాలయా
నీలమేఘవర్ణ శ్రీశ - నిత్యహారతి గొనుమిదే ||హా||

2. పరమపురుష - పన్నగాధిప - పచ్చకర్పూరహారతీ
పరమపావన - పద్మబాంధవ - పతితసీతాభామతో ||హా||

3. దేవదేవా - దీనబాంధవ - దివ్యహారతి గొనుమిదే
వీరలక్ష్మిసన్నుత శ్రీ - విజయలక్ష్మి మనోహరా ||హా||

24

(ప్రాణను సేయరారో - పుండరీకాక్షునకు) వలె.

ప|| హారతీ - యిచ్చేద - శ్రీరఘురాములకు
అ|| అతివ సీతమ్మకు - అనుజా లక్ష్మణునకు ||హా||

1. ప్రత్యగభిన్నాత్మ - పరమాత్మశౌరికి

భరతశత్రుఘ్నులకు - పవమానతనయునకూ ॥హా॥

2. కళ్యాణ జానకీనాథునకు - శరణాగతరక్షకునకు
సారసనేత్రునకు - సర్వసాక్షియైనవానకు ॥హా॥

3. శ్యామలాంగునకు - శాంతస్వరూపునకు
వీరలక్ష్మి సన్నుతునకు - విజయసంకేతునకు ॥హా॥

25

(ఆటలాడుకోరా— నాముద్దులమాట గదరా) వలె.

ప॥ జయజయ - హారతిదే గొనుమా - శ్రీరామా - సీతాదేవితో

అ॥ జయ జయ - ధీర - జగజ్జగదీశ్వర - రఘుకులతిలక - రఘురామా ॥జ॥

1. పద్మపత్ర విశాలలోచన - పద్మనాభ పరాత్పర కేశవ
పతితపావన - పన్నగశాయి - పురుషోత్తమ - దయాకర - శుభకర ॥జ॥

2. నీ వన్నె నీనవ్వు మోమునకు - నీలాంబుజనయనుడవే - నిరతేక్షణా
నిరుపమాన సౌందర్య శ్రీరామా - ముల్లోకపూజిత - శుభచరిత ॥జ॥

3. గౌతమసతిని - కరుణతో బ్రోచిన - కౌసల్యావరపుత్రరత్నమా
తారకనామా - దశరథతనయా - దాసురాలగు వీరలక్ష్మి యిచ్చే ॥జ॥

26

(అథరాజవదనా— పార్వతీపరమేశనందనా) వలె.

ప॥ కర్పూరహారతి - గైకొనుమా - సీతామనోహర

అ॥ సీతామనోహరా - సృష్టిసంరక్షకా ॥క॥

1. శరణన్నవిభీ - షణునిగాచిన - శాంతస్వరూపకా
శ్యామలాంగాప్రహ్లాద - సేతుబంధనా - ధీరా ॥క॥

2. భక్తపరుల నెందరినో - పావనులజేసితివి
పాండవపరిపాలా - వీరలక్ష్మిప్రసన్నహారా ॥క॥

3. వినతగుణ సౌందర్యశీలా - నిజభక్తపాలా
విన్నపం బాలింపు - వీరలక్ష్మీసమన్విత ||క||

27

(నేడు మనమందరముగూడి పాడుదము పరమేశుని) వలె.

ప|| రామచంద్రా నీకు జయము - హారతి నిత్తద గైకోనుమయా
అ|| రమ్యగుణ - రఘురామచంద్రా - రమణిసీతతో గైకొనుమిదే ||రా||

1. కరుణాశీలా - సుగుణశీలా - భక్తపాలన - శుభకర
భామసీతతో - గైకొనుమా - సిరిమంగళహారతి దే ||రా||

2. నిత్యమంగళ - నిర్వికార - నిఖిలలోకపూజిత
దీనజన మందార - వేగా - దివ్యహారతి గొనుమిదే ||రా||

3. విశ్వపాలన - వితరణగుణ - వీరలక్ష్మీ సమన్విత
మంగళాంగ - మదన మోహన - మారుతాత్మజప్రియా ||రా||

28

(భజనసేయుదాము- రారమ్మా- భద్రాద్రిరామా) వలె.

ప|| కర్పూరహారతి - యిచ్చెద - గైకొనుమా - రామా
అ|| శ్రీకరుణాకర - భక్తపరాత్పర - శ్రీలక్ష్మీమనోహర -
శ్రీరఘురామా ||క||

1. అండజవాహన - అసురసంహారక
అయోధ్యపురీపరిపాలా - అనంతపద్మనాభా ||క||

2. శంఖచక్రాధరా - దీనదయాకర - వీరలక్ష్మీ
సమన్విత - విజయాంబరధరా - విజయజయలక్ష్మికి. ||క||

29

(రామ నను కావవా — ప్రేమలేదాటరా) వరె.

ప॥ కొనుమిదె - హారతిదే - రామా - కోదండరామా
అ॥ కోమలీ - సీ - త - తో - కోసలనాయకా - ఆ, ఆ, ఆ ॥కొ॥
1. రఘువంశపావనా - రాక్షససంహారా
రమణీమోహనాకార - రక్షించిబ్రోవరా ఆ, ఆ, ఆ ॥కొ॥
2. మునిజనసన్నుతా - ముల్లోకపూజితా
సారసాదళలోచనా - సత్యపరిపాలనా ఆ, ఆ, ఆ ॥కొ॥
3. భవదీయపాదసేవా - భక్తి నా కొసగుమా
నిన్నె మది నమ్మితి నే - నీరజనాభా హరీ ఇ, ఇ, ఇ ॥కొ॥
4. వైకుంఠపురనివాసా - వామాంకలక్ష్మీధర
వనమాలికాధరా - వసుధాసంరక్షకా ఆ, ఆ, ఆ ॥కొ॥
5. దేవదేవా హరీ - దివ్యమంగళరూపా
వీరలక్ష్మీసన్నుత - విజయలక్ష్మీసేవితా ఆ, ఆ, ఆ ॥కొ॥

30

(గైకొను హారతి— గౌరీ— పాహి) వరె.

ప॥ హారతీ - ఇదే - గొనుమా - జానకీపతే
అ॥ కరుణతో - గైకొనుమా - కల్యాణరామా
కందర్పజనక - సుందరవదనా ॥హా॥
1. నిత్యమునీ పాదసేవయొసగుమా-నీలవర్ణరామా-జాలమేలరా॥హా॥
2. పరమదయాకర - పార్థసారధీ - పాలించి బ్రోవుమా -
పట్టాభిరామా ॥హా॥
3. దిక్కు నీవెయనీ మదినినమ్మితి-దివ్యలోకవాసా- దీనబాంధవా॥హా॥

4. ధరణీశ్వర మము - దయజూడుమా వీరలక్ష్మీనుత -
పూజితా రామ ||హా||

31

(చిన్నవాడ — నన్నేలుకోర — కన్నుప్రాయము నుంటిరా) వలె.

ప|| రామచంద్ర - నీకు - జయహారతిస్తును - గైకొనుమా
అ|| రమణిసీతాదేవితోను — రమ్యగుణ - రఘురామచంద్రా ||రా||
1. రాతిని - నాతిగజేసి - ఖ్యాతినిబొందినరామ
రఘుకులావంశవర్ధన - రక్షణాధామ బ్రోవుముర ||రా||
2. మంగళాలయ - మదనమోహన - మారుతాత్మజప్రియహరీ
మనవి - గొనుమా - మానరక్షక - మాధవా
మముబ్రోవుముర ||రా||
3. శబరియెంగిలిఫలము చేకొని - ఇడనివదవి - శబరికొసగవె
సేతుబంధన - శాంతమూర్తి - సేవరొనగి బ్రోవుముర ||రా||
4. దశరథాత్మజ - ధరణిజాపతే - దేవదేవా - దీనబంధూ
వీరలక్ష్మీపూజితా ప్రభో - విశ్వామిత్రుని యాగరక్షక ||రా||

32

(గోపాలా - కృష్ణుని - గంటిరా — ఎన్నైనాగాని) వలె.

ప|| హారతీ - యిచ్చెద - రాములకు - ఆదిలక్ష్మీసీతకు
అ|| అంతటానిండియుండిన - ఆదిమధ్యాంతములు లేని
ఆదిలక్ష్మీసీతతోను - అవతరించిన రాములకు ||హా||
1. తాటకిని - మర్దించి - తపసియాగముగాచి
శివధనస్సునుద్రుంచి - సీతనూపెండ్లాడిన - శ్రీరాములకు ||హా||

2. దండకాటవులకు - వెడలి - ఖరకంధునీ - బరిమార్చి
ధరణిజను - చేకొని - తక్షణం - బయోధ్యచేరిన -
శ్రీరాములకు ॥హా॥

3. పవమానతనయునితో - భరతశత్రుఘ్నులతో
పక్కనులక్ష్మణసీతలతో - పట్టాభిషేక మొందిన
శ్రీరాములకు ॥హా॥

4. నీలమేఘవర్ణహారీ - నిరుపమసౌందర్యనిధీ
వీరలక్ష్మీసన్నుత - శ్రీ - వీరాధివీరుడు - శ్రీరాములకు ॥హా॥

33

(ఏకిర — లక్ష్మణ — ఏకిర — నాసిక) వరె.

ప॥ హారతిగొనుమా - శ్రీరఘురామా
అ॥ శ్రీకరుణాకరా - సీతామనోహర ॥హా॥

1 తాటకిమర్దన - మునిజనావన - దశరథనందన - దివ్య
దయాగుణా ॥హా॥

2. గౌతమపత్నిని - కరుణతో బ్రోచిన - కరిరాజపాలా -
కారుణ్యలోలా ॥హా॥

3. శివునివిల్లు విరచి - జనకుని మెప్పించి - సీతను
వరించిన శ్రీరామచంద్ర ॥హా॥

4. మంగళనామా - మాధవరామా - విజయలక్ష్మితో
గొనుమా వీరలక్ష్మియిచ్చే - ॥హా॥

34

(కందు — కందు — సీతమ్మ — కైవిదుకరేక్రిష్ణ) వరె.

ప॥ హారతీ - గై - కొను - మా - కో - దం - డ - రామయ్యా
అ॥ అనా - థ - నాథా - ఆ ర్త - శరణ్యా ॥హా॥

1. సీతామనోహరా - సృష్టిసంరక్షకా - సుకుమారశరీరా -
సుందరరూపా ॥హా॥
2. సరసిజాదళనేత్ర - శాంతస్వరూపశ్రీ
నిరతము - నీపదసేవ - యొసగుమా ॥హా॥
3. మారుతాత్మజప్రియా - మానసంరక్షకా
మంగళా మొసగుమా - మానసహారా ॥హా॥
4. కోటిసూర్యప్రకాశా - కోదండరఘురామా
కోమలహృదయా నిన్ - కొనియాడతరమా ॥హా॥
5. దేవదేవాహరీ - దివ్యలోకావాస
విజయలక్ష్మితో గొనుమా - వీరలక్ష్మియిచ్చే ॥హా॥

35

(మంగళాలయు - మగువాక - బ్రోవుమయా) వలె.

ప॥ జానకిరమణ - జయహారతి దే - గొనుమా
అ॥ జయహారతి దే గొనుమా - జగదాధారా ॥జా॥
1. కారుణ్యాలోలా - కరిరాజపాలా - కర్పూరహారతి దే
శ్రీరఘురామా - శ్రీలక్ష్మితో గొనుమా ॥జా॥
2. అవనీజలోలా - అమరేంద్రవినుత - రత్నాలహారతి దే
రాఘవరామా - రక్షించి బ్రోవుమయా ॥జా॥
3. విశ్వమోహన - వీరాధిపా - వీరలక్ష్మినన్నుత
నీరజనేత్రా - నీరాజనమిదే - గొనుమా ॥జా॥

36

(పెండ్లాడుమిా - చెలియా - అచెలువుఁడు నీ ప్రాణనాథునితో నేడు) వలె.

ప॥ కర్పూరంపుహారతీ - గొనుమా - ఓ - కౌసల్యసుకుమార
కాంత - లక్ష్మితోడ

అ॥ కారుణ్యసాగర - కనకాంబరాధర
కాంత జానకితోగూడి - గైకొనుమా వేగ ॥క॥

1. మానిజనావన - మానామము నీకింత
మంగళహారతి - బంగరువాలు తెస్తిమి ॥క॥

2. ఎంతో వేడుచున్న - పంతామ నీకింత
పరిమళహారతి - పణతి - సీతతోగూడి ॥క॥

3. విశ్వంబరాధర - వినుతగుణాకర
విజయలక్ష్మితోగూడి - వీరలక్ష్మి యిచ్చే ॥జ॥

37

(ఎవ్వరిదానవే - బాలా - నీట్లానితిపంబు - నేయనేలా) వలె.

ప॥ నీలవర్ణ - శ్రీరామా - నిరుపమసౌందర్యమూర్తి
అ॥ నీనవ్వుమోమునకు - నీరాంజనంబిదే
కరుణతో గైకొనుమా - కాంత - శ్రీలక్ష్మితో ॥నీ॥

1. అహల్యశాపవిమోచన - అంబుధిబంధన రామా
ఆదరింపుమయ్య - అవనీజనాధార - తారకనామము
దయతోను బ్రోవుమా ॥నీ॥

2. కమలదళనేత్ర - రామ - కరుణతోజూడుమయ్యా
కరినీ రక్షించినా - గరుడగమనహరీ - మంగళరూప -
మానవనాయక ॥నీ॥

3. వైకుంఠనాయక - రామా - వందనమిదే గైకొనుమా
లోపము లెంచకుమ - లోకసంరక్షక - పద్మమాలాధర -
పరమాత్మ కేశవ ॥నీ॥

4. వినుతగుణాకర - రామా - విజయలక్ష్మిదేవితోను

వీరలక్ష్మి యిచ్చే - విజయహారతి
వనమాలికాభరణ - వనచరపోషకా ||సీ||

38

(పూజచేతాము - రారమ్మా - యీవేళ - మహాలక్ష్మికి) వలె.

ప|| హారతి - ఇవ్వా - రారమ్మా - సీతారాములకు

అ|| హారతి - ఇవ్వారాగే - అతివలెల్లారు - మీరు
నీరజానేత్రునకు - నిత్యమంగళజయ ||హా||

1. బంగారుపళ్ళెముతో - పచ్చకర్పూరంపు
భామసీతమ్మకు - పరమాత్మరాములకు ||హా||

2. కమనీయగాత్రునకు - కౌసల్యాతనయునకు
కరిరాజవరదునకు - కారుణ్యాలోలునకు ||హా||

3. పరమపురుషునకు - భద్రాద్రివాసునకు
భక్తుల బ్రోచేటి - వీర - లక్ష్మీసన్నుతునకు ||హా||

39

(మాఅన్నకుమారునకు - చిన్నిమేనల్లునకు - మంగళమని పాడరే) వలె.

ప|| మంగళహారతి దే - ఘనశ్రీరామచంద్రులకు - సీతామహాలక్ష్మికి

అ|| తాటకిని మర్దించి - తపసియాగము కాచి
మన్ననలనొందిన - మారామచంద్రునకు ||మం||

1. రాతి నాతిగ జేసి - ఖ్యాతిని చెందిన
రాక్షసహారునకు - రఘువంశ చంద్రునకు ||మం||

2. హరునివిల్లు విఱిచి - అతివను పెండ్లాడి
అయోధ్య జేరిన - అనంతరామునకు ||మం||

౩. విశ్వామునసంతాను - కుక్షినిసంపిన
వీరాధివీరునకు - వీరలక్ష్మీనన్నుతునకు ||మం||

40

(ఆనందమే — రామభజనా — గోవిందనామస్మరణా) వలె.

ప|| కరుణింపుమా — జయరామా — కర్పూరహారతి దే
అ|| కారుణ్యసాగర — రామా — కాంతా — సీతతోగూడి ||క||

1. పక్షీంద్రవాహన — యను — పాలింపుము — దశావతార
పరమాత్మ — జానకిలోలా — భవభయహర రామా ||క||

2. వేదావేదాంతవేద్య — వేడుచునుంటి — నెంతో
నీలవర్ణ — జాగదేలా — నిన్నే నమ్మితి శ్రీరామా ||క||

3. రాతి నాతిగజేసి — రక్షించిన — రఘువీరా
రఘువంశరత్నదీప — రక్షింపుమా — శ్రీరామా ||క||

4. సనకసనందనులు — సన్నుతించినా — శ్రీహరి
సనాతనా — సర్వేశా — వీరలక్ష్మీ — సన్నుత శ్రీరామా ||క||

41

(రమారమణ — గోవిందా — జయహారతిదే) వలె.

ప|| హారతి—గై కొనుమా—శ్రీరఘురామ—ఇదే గొనుమా—జయ
అ|| మందరగిరిధార — మణిభూషణాకర
మగువ శ్రీలక్ష్మితో — మత్స్యావతారుడ ||హా||

1. పరమపావనమూర్తి — భవభయరహితుడ
కూరిమితో — కృపజూపు — కూర్మావతారుడ ||హా||

2. వనమాలికాభరణ — వసుధాసంరక్షక
వైకుంఠనాయక — వరహావతారుడ ||హా||

3. నారదవందిత — నందగోపకుమార
సమ్మతి - నిన్నంతో — నరసింహావతారుడ ||హ||

4. వటపత్రశయనుడ — వర్ణింప వశమా నిన్
వందనంబులు గొనుము — వామనావతారుడ ||హ||

5. పరమాత్మ శ్రీశౌరి — పద్మమాలాధర
పాలించి — బ్రోవుమా — భార్గవతారుడ ||హ||

6. రఘువంశపావన — రాక్షసనంహార
రక్షించవమ్ము మము — రామావతారుడ ||హ||

7. కాళింగమర్దన — కంసాసంహారక
కృపతో బ్రోవుము — క్రిష్ణావతారుడ ||హ||

8. బృందావనాలోలా — పుండరీకాక్షుడ — నీ
బుద్ధులెన్నగవశమ — బుద్ధావతారుడ ||హ||

9. కందర్పసుందర — ఖడ్గధారి హరి
కరుణింపుమా — మమ్ము — కలికావతారుడ ||హ||

10. విష్ణుస్వరూపుడ — అవతారపురుషుడ
శ్రీలక్ష్మియిచ్చే — విజయాజయమంగళా ||హ||

42

(కంపు - కందు - సీయన్నకై - విడువకేకృష్ణ) వలె.

ప|| జయము — మంగళంబిదే — జయము — జయము — శ్రీరామా

అ|| జనకాత్మజాప్రియా — జయము — రఘురామా ||జ||

1. తాటకిని మర్దించి — తపసియాగము గాచి
రాతి నాతిగజేసి — ఖ్యాతినందిన — రామా ||జ||

2. హరునివిల్లు విఱచి — అతివను పెండ్లాడి
పరశురాముని — గర్వ — భంగమొందించినా రామా ||జ||

3. పితృవాక్యపాలన — పుత్రధర్మమంచు
పత్నితో — కానలకు — పైనమైనారామా ||జ||
4. దశకంఠు బరిమార్చి — ధరణిజ అనుజుంగూడి
తక్షణము — అయోధ్య — తరలివచ్చినరాగా ||జ||
5. భద్రాద్రిపురవాస — భామసీతకు నీకు
విజయహారతీదె — వీరలక్ష్మీనుత రామా ||జ||

43

(ఏమిరా - పట్టాభిరామా - ఎందుకలిగినావురా) వలె.

ప|| పాహికృష్ణ — పాహికృష్ణ — పాహికృష్ణ — పాహిమాం
అ|| పాహిపాహి — అనంతరూపా — పచ్చకర్పూరహారతీ ||పా||
1. సకలబృందావనవిహార కృష్ణ — సత్యపాలన — మాధవా
రాధికామనోహరా — రాక్షససంహారకా ||పా||
2. కరుణతో గజరాజునేలిన — భక్తవత్సల — శ్రీధరా
భావమందు నీదునామ - భక్తియొసగి బ్రోవుమా ||పా||
3. ద్వారకాపురవాస కృష్ణ — దోషరహిత ని - రామయా
దోసిలొగ్గి వేడుచుంటిని - దీనరక్షక - బ్రోవుమా ||పా||
4 విశ్వపాలన - వితరణగుణ - విజయము లొసంగుమా
వీరలక్ష్మీసన్నుత - విజయహారతి గొనుమిదే ||పా||

44

(భక్తజనపాలా—కరుణాకర—పావనానామ) వలె.

ప|| శ్రీవేణుగోపాలా - గైకొనుమా - సుమంగళహారతీ -
మారపాహి
అ|| మనవిగైకొనుమా - మహిమాత్మ - సత్యపాలాన-సర్వేశా ||శ్రీ||

1. తల్లిదండ్రిగురువు - దైవామనుచునమ్మితిని - నిన్నింతో
తాండవలోలా — దయాకర — దయతోబ్రోవుమా -
దయానిధే ॥శ్రీ॥
2. అతివ ద్రౌపది హాకృష్ణా యనుచు వేడగను, అక్షయముగ
వలువలొసగినావనాస - వందనంబిదుగోవనమాలీ ॥శ్రీ॥
3. వాసిగా పినపళ్ళపురమున వరలుచుంటివి పరమాత్మ
వణతిరుక్మిణీసత్యలతో—హారతిదె - గొనుమా—కరుణానిధే ॥శ్రీ॥
4. ప్రేమతో గజరాజు నేలిన - భక్తవత్సలుడా
విజయాధర విజయహారతీ వీరలక్ష్మీహృదయ పరిపాలా
పాహి శ్రీహరీ ॥శ్రీ॥

45

(పాడవేరాట్నమా (వణవభారతగీతి) వలె.

ప॥ హారతీ — గైకొనుమా — గోపాలక్రిష్ణయ్యా
అ॥ ఆనంద — ముకుంద అచ్యుత మాంపాహి ॥హా॥
1. గోపరీపాలక — గోవర్ధనోద్ధారి — కొనియాడతరమా నిన్
కోటిమన్మధరూప-కూరిమితోకృపజూపు-కృష్ణపరమాత్మక ॥హా॥
2. మోహినీవేషధర - మోక్షప్రదాయకా
రాధాహృదయవాస - రాక్షసాసంహార
సుందరసుకుమార - సుగుణభూషణ కృష్ణా ॥హా॥
3. వాసిగా పినపళ్ళపురమున — వెలసినశ్రీవేణుగోపాలా
శ్రీలక్ష్మీసత్యలతో — వీరలక్ష్మియిచ్చే — విజయమంగళ
జయా ॥హా॥

46

(భారతభూమి - మనదేశానీ - ఫలితము -మనశేడి)వలె.

ప॥ వేగరారా — వేణుగోపాలా — హారతియిదెగొనుమా

జయహారతి — యిదెగోనుమా - శుభహారతి — యిదెగోనుమా

అ|| అవనిజలోలా — ఆశ్రితలోలా

సుందరవదనా — నందకుమారా ||వే||

1. నీలవర్ణ యీజాలమదేలా - నిరుపమాన - కరుణాకర శ్రీహరీ
పరమపురుష — నీపదపద్మములకు — పరిమళహారతిదే —
భయవిహార ||వే||

2. చిన్నబాలుడు — శ్రీహరిహరియన
ప్రేమతోను — ప్రహ్లాదుని బ్రోవవే — నగధరకృష్ణ
నామొఱవినవా — నవరత్నపుహారతిదే — నామదినిన్నే నమ్మితి
గా ||వే||

3. వాసిగాను పినవళ్ళపురమునా — వెలసియున్న శ్రీ — వేణు
గోపాలా, శ్రీలక్ష్మిసత్యభామలతో — స్వీకరింపుమా —
సుందరహారతిదే ||వే||

4. పదునాల్గుభువనంబులు — కుక్షిలో
పొందుగ నిలిపిన - పుండరీకాక్ష
విజయాంబరధర - వినుతగుణాకర
వీరలక్ష్మివినుత - విజయహారతిదే ||వే||

47

(భక్తజనపాలా - పరమాత్మ - పలుకవదియేలా) వలె.

ప|| మురళీకృష్ణయ్యా — ముత్యాలహారతిదే - గొనుమా రుక్మిణితో

అ|| సత్యభామాప్రాణలోలా - సత్యపరిపాలా - సర్వేశా ||ము||

1. గోవర్ధనపర్వతంబు గొడుగుగా చేతను ధరించి
గోపగోపులనూ - కాపాడిన - ఘనుడవు - నీవే కరుణాకర ||ము||

2. పసితనమున — పాలీయవచ్చిన పూతనాను

రూపుమాడిన — పుండరీకాక్ష — శ్రీహరీ —ద్వారకీవాసా —
దయాళో ॥ము॥

3. మన్నుదిన్నావనుచు మాత - మరిమరీ దండనసేయ
అన్నిలోకాముల్ నోటను — అట్టేజూపితివి
పరమాత్మ — పన్నగాశాయి — దయానిధే ॥ము॥

4. మోహినిరూపంబుదాల్చి - మోదమున నమృతము చేకొని
అసురులాకు — అట్టేజూపుచు — సురులకొసగినా —
శుభగుణాకర ॥ము॥

5. విశ్వమంతయు — కుక్షినింపిన —విజయవరిపాలా
గోపాలా-వీరలక్ష్మినిబ్రోవుమా—కోమలహృదయా శ్రీహరి ॥ము॥

48

(ఎంతరాజిలె — వోవాడిననీవు) శరె.

ప॥ హారతీయిదె — మురళీగోపాలకృష్ణ

అ॥ హారతీగైకొనుమా — అతివరుక్మిణితో
ఆనందశుభచరితా — అనుదినమునమా ॥హా॥

1. యమునానదివిహార — యశోదాకుమార
సుందరా — సుకుమార — మందరగిరిధర ॥హా॥

2. పుండరీకవరదా — పండరీశ్రీరంగా
పారిజాతహార — పరమపావనమూర్తి ॥హా॥

3. వాసిగపినపళ్ళపురమున — వెలసిన
శ్రీవేణుగోపాలా — శ్రీలక్ష్మినత్యలతో ॥హా॥

4. విశ్వవ్యాపకా — విమలస్వరూపక
వీరలక్ష్మినుత — శ్రీవాసుదేవా ॥హా॥

49

(ఎవ్వారోరి - బాలులార — యూరిగింపుమారాజుతోను) వలె.

ప॥ వేణుగోపాలక్రిష్ణ — వేదా వేదాంత వేద్యా
అ॥ రాధారుక్మిణిలోలా — రత్నాలహారతియిదే ॥వే॥
1. భక్తులైన పాండవులను — కరుణాతో కాపాడిన హరీ
కల్యాణగోపాలా నీ — కంజముతే — మదినమ్మితి ॥వే॥
2. దీనజనులను బ్రోచే — బిరుదూదాల్చినహరీ
రమణీమోహనాకార — రక్షింపుమా — రాజీవాక్ష ॥వే॥
3. వాసిగానుపిన — పళ్ళపురమున వెలసియున్నా
శ్రీవేణుగోపాలా — శ్రీలక్ష్మీసత్యభామలతో ॥వే॥
4. వైకుంఠనాయక హరీ - వందానమిదె గైకోనుమా
వామాంకలక్ష్మీధరా — వీరలక్ష్మీనన్నుతా ॥వే॥

50

(పణతితో — నీపతినిగూడియు - పూలబంతులనాడుమా) వలె.

ప॥ హారతిచ్చెద — బాలక్రిష్ణ - అతివ రుక్మిణితోగూనూ
అ॥ హారతీ - జయహారతీ - శుభ - అచ్యుతా - కరుణామయా ॥హా॥
1. ఎన్నోవిధముల — వేడుచుంటిని — యాదవాకులభూషణా
పతితపావనా — బాలక్రిష్ణ — స్వామి మమ్ము బ్రోవుమా ॥హా॥
2. మంగళాలయ — మారజనకా — మాధవా — మురాహరీ
నీలవర్ణ — నీదుపాదభక్తి — దయతో నొసగుమా ॥హా॥
3. పార్థసారథి - పన్నగాధిప — పద్మనాభ — పరాత్పరా
విశ్వపాలన — వితరణాగుణ — వీరలక్ష్మీసన్నుతా ॥హా॥

51

(గజ్జెలందెలు మ్రోయుకృష్ణా – కదూపార వెన్నమ్రింగిపోరా) వలె.

ప॥ మంగళహారతిదే – కృష్ణా – ఓ – సుందరనందకుమార

అ॥ మాధవ శ్రీధర- రాధామనోహర-రత్నాలహారతిదే కృష్ణ ॥మం॥

1. గోవర్ధనగిరిధర కృష్ణా – కోటిసూర్యసమతేజా
గోపికలోలా – కోమలహృదయా – మోహనరూపా – మురళి
ధరా కృష్ణ ॥మం॥

2. ముదముతో – ముకుందశౌరీ – కృష్ణ – ముత్యాలహారతిదే
గొనుమా
విశ్వంభరాధర – విజయసంరక్షక – వీరలక్ష్మీసన్నుతకృష్ణ ॥మం॥

52

(వదినెలార – మీరు – ఎపుడు – వచ్చినారండీ) వలె.

ప॥ బాల – గోపాలకృష్ణా – పన్నగశాయీ

అ॥ పచ్చకర్పూరహారతి గొను – పరమకరుణ – రయో ॥బా॥

1. మురళికృష్ణ – మోహనాంగ – ముల్లోకపూజితా
ధరణీశ్వర – దయతో మము – వేగబ్రోవుమా ॥బా॥

2. గోపికావస్త్రాపహార – కోమలహృదయా
పరమపురుష – భక్తవత్సల – పార్థసారథీ ॥బా॥

3. వెన్నదొంగవనియందురు – వేదాంతవేద్య – నిన్
నీలీలలు కడుచోద్యమయ్యె – నీరజేక్షణా ॥బా॥

4. వాసిగాపిసపళ్ళపురమున – వెలసియుంటివి
బాలారుక్మిణి – సత్యభామాలతో గూడి ॥బా॥

5. బీదజనుల నాదరింప – బిరుదుదాల్చితివీ
వీరలక్ష్మీసన్నుత శ్రీ – వేణుగోపాలా ॥బా॥

53

(బంతులాడిరి—శ్రీ—రాధాకృష్ణులు) వలె.

ప॥ రాధాగోపాలక్రిష్ణ - హారతీయిదె - జయ

అ॥ రారా మురళీవినోద - రమణీమోహానాకార
పరమమంగళామూర్తి - పార్థసారథీ - జయ

1. ఈశా - పరమేశా - జగదీశ్వర కృష్ణ
దేవదేవ - దీనబంధు - దివ్యహారతీ జయ ॥రా॥

2. ద్వారకనివాస కృష్ణ - దోషముల నెంచకుమా
దోసిలొగ్గి వేడుచుంటి - కరుణజూడుమా జయ ॥రా॥

3. విశ్వము ధరియించిన - వీరాధివీరుడా
వీరలక్ష్మినన్నుత - శ్రీ - విజయలక్ష్మితో జయ ॥రా॥

54

(చిన్నవాడ — డ — నన్నేలు — కోర — కన్నె ప్రాయము నుంటినిరా) వలె.

ప॥ బాలక్రిష్ణా - పరమపురుషా - పరిమళాహారతి - గొనుమా

అ॥ భాను తేజ - పద్మబాంధవ - పాలనాసేయుము కృష్ణా ॥బా॥

1. గోపికాహృదయాపహార - గోకులానంచార శ్రీహరి
యాదవాకులదివ్యరత్నమ - ఎన్నవశమా - నీదుమహిమలు॥బా॥

2. శంఖచక్రపీతాంబరాధర - పక్షివాహానప్రియ - హరీ
వీరలక్ష్మివినుత కృష్ణా - విజయహారతి జే నీకు ॥బా॥

55

(దేవాదిదేవా — కావరావా) వలె.

ప॥ హారతి-యిదిగో-శ్రీరాధాకృష్ణ-హారతిగొనుమారుక్మిణీనాథా

అ॥ వరాహామూర్తి - వసుధోద్ధారక

వనమాలాధర - వరగుణశీలా ||హా||

1. కాళింగమర్దన - కమనీయగుణా
దీనబాంధవ - దేవదేవా
యదుకులభూషణ - రేల యీజాలము ||హా||

2. భుజంగశయనా - పూతనసంహార
గోవర్ధనధర - కోమలాకార
గొనుమిదె హారతి - కూరిమితోను ||హా||

3. విశ్వంభరాధర - వినుతగుణాకర
వీరలక్ష్మీనన్నుత - విజయగోపాలా
విజయలక్ష్మితో - వేగ మిగొనుమా ||హా||

56

(బాలా - రుక్మిణి - నాతో - బంతూలాడగదే) వలె.

ప|| హారతి - గైకొనుమా - అతివరుక్మిణీతో
అ|| ప్రొద్దోయె - జాగేలా - బాలగోపాలా ||హా||

1. పారుజాతహార - పతితోద్ధారా
పచ్చలహారతి - పరమాత్మక్రిష్ణా ||హా||

2. జగన్మోహనరూపా - జగదాధార
జయజయగోపాలా - తాండవలోల ||హా||

3. విశ్వరూపధర - విమలస్వరూప
వీరలక్ష్మీనుత - విజయగోపాలా ||హా||

57

(ఆరగించుమా - శ్రీరామచంద్రా - ఆరగింపుమా) వలె.

ప|| మంగళంబిదే - పార్థసారథే
అ|| మందరాధరుడ - మగువ రుక్మిణితో

సుందరశుభాంగ - బృందావనలోలా క్రిష్ణా ||మం||

1. సత్యసంధాత్మక - చక్రగదాధర
అమితవిక్రమశాలీ — ఆనంద శ్రీకృష్ణ ||మం||

2. గజరాజు మొరవిని - కరుణతో - వేగ వెంచి
మకరినిద్రుంచిన - మధుసూదనా - క్రిష్ణ

3. పేదాకుచేలుని - పిడికెడటుకులుగొని
అష్టయిశ్వర్యములు - అట్టె యొసగిన కృష్ణ ||మం||

4. ఫణిరాజుశయ్యపై - బాలా రుక్మిణితో
పవ్వళించియున్న - పరమాత్మ శ్రీకృష్ణ ||మం||

5. ద్వారకానిలయా - దీనజనపాలా
వీరలక్ష్మీసుత - విజయలక్ష్మితో కృష్ణ ||మం||

58

(శాంతములేక - సౌఖ్యములేదు — సారసదళనయనా) వలె.

ప॥ జయజయ - హారతీ - జనార్దన - గైకొనుమా.

అ॥ జానకీమనోహరా - జగదోద్ధారా ||జ||

1. దేవదేవా - హరీ - దివ్యప్రకాశుడా
పరమమంగళమూర్తి - పద్మకర్పూరంపు ||జ||

2. అహల్యపావనా - అవనిజపావనా
అంబుధిబంధన - అసురసంహారక ||జ||

3. నీలమేఘశరీరా - నిఖిలలోకపూజితా
నీరాంజనంబిదే - నీకర్పూరముతో ||జ||

4. భవశేశ్వరాపుర - వరమందు వెలసిన
జానాజనార్దనా - దయతోను శ్రీలక్ష్మితో ||జ||

5. విశ్వంభరాధరా - విజయసంరక్షక
వీరలక్ష్మి యిచ్చే - విజయమంగళ - జయ ||జ||

59

(కొనియాడతరమా – నిన్నుకువలయవినుత) వలె.

ప॥ స్వీకరింపుము - హారతీ - శ్రీరుక్మిణితో

అ॥ శ్రితజనపరిపాలా - శ్రీగోపాలకృష్ణా ॥స్వీ॥

1. నిగమగోచర శౌరీ - నిత్యానంద మురారీ
నిత్యమంగళరూపా - నీనవ్వు మోహనకరు ॥స్వీ॥

2. కపటనాటకధారీ - గరుడగమన హారీ
గజరాజవరదుడ - కలుషసంహారుడ ॥స్వీ॥

3. వాసిగ పినపళ్ళ - పురమున వెలసినా
శ్రీవేణుగోపాలా - శ్రీరుక్మిణిసత్యలతో ॥స్వీ॥

4. విశ్వంభరాధర - వినుతగుణాకర
వీరలక్ష్మిహృదయవాసా - చిద్విలాసా ॥స్వీ॥

60

(బాలమేలు – గోపాలక్రిష్ణ – నీలీలలు – గనుగొననాతరమా) వలె.

ప॥ మంగళకర - శ్రీరాజగోపాలా
మంగళహారతి - ఇదిగొనుమా జయ

అ॥ మారునిజనకా- మాధవక్రిష్ణ-మగువరుక్మిణితో-చేకొనుమా॥మం॥

1. కనకాంబరధర - కమలదళేక్షణ
కరుణజూపుమా - కరుణానిధే
గోవర్ధనగిరిధర - గోపాలా - గోకులబాలా - గోవిందా ॥మం॥

2. రాధామనోనివాస - శ్రీకృష్ణ - రమ్యగుణాకర
రక్షింపుమా - భక్తదయాపర - పన్నగశాయి - వచ్చ
కర్పూర హారతిదే ॥మం॥

3. వాసిగాను పినపళ్ళపురంబున - వెలిసియున్న వేణుగోపాలా
వెలదిరుక్మిణి- సత్యభామలతో- వీరలక్ష్మి నుత-గైకొనుమా॥మం॥

61

(జంతులాడరాకే - బాలికామణికో - ఇంతిరుక్మిణీనా - చెంతజేరి) వలె.

ప॥ మంగళాహారతీ — మాధవా — గైకొనుమిదే
అ॥ మందారోద్ధారుడ - మధుసూదన - హరే ॥మం॥
1. పక్షీంద్రవాహన - పరమాత్మా - మురారే
పాలనసేయుము - పరమపురుష - వరదా ॥మం॥
2. వైకుంఠనాయక - లోకసంరక్షక
లోపాములెంచాకుమా - ఆపదోద్ధారక ॥మం॥
3. విశ్వంభరాధర - వీరలక్ష్మి నుత
కాంతశ్రీలక్ష్మితో - కమలాక్ష కర్పూర ॥మం॥

62

(భారతభూమీ మనదే కానీ — ఫలితము — మనకేదీ) వలె.

ప॥ హారతిగొనుమా - అచ్యుతకృష్ణ - ఆనందమురారే - ప, ప, ప
అ॥ అనాథనాథా - ఆర్తశరణ్యా
ఆనందంబున - అనుదినంబును - జయ్, జయ్, జయ్ ॥హా॥
1. తాండవలోలా - తారకనామా
పతితోద్ధారా - పదకమలములకు - జయ్, జయ్, జయ్ ॥హా॥
2. కరిరాజు-ఆ-మకరికిచిక్క-కావుమనుచు శ్రీహరియని వేడ
కరుణతో బ్రోచిన — గరుడవిహారా — కర్పూరహారతిదే
జయ్, జయ్, జయ్ ॥హా॥

౩. పేదకుచేలునకు - పెన్నిధియొసగి
ప్రేమతోను - ప్రహ్లాదుని - బ్రోవవె
విజయాంబరధర - వీరలక్ష్మికి
విజయము లొసగుమ - జయ్, జయ్, జయ్ ||హా||

63

(వాసుదేవా – జాలిలేదా – వనమాలీ – బ్రోవరావా) వలె.

ప|| మంగళహారతి గొనుమా - మాధవా - బృందావనలోలా
అ|| మహిధరాయ— మంగళాలను— మారుతాత్మజప్రియహరీ||మం||
1. సర్వసుగుణలక్షణాయ — సత్యధర్మపరాక్రమాయ
గోపికామానసహరా— గోకులాసంచార శ్రీహరి ||మం||
2. వేణువీణాగానలోలా — వేసురు నిను వేడుచుంటిని
కమలనయనా—కరుణాలోలా - కావుమా- కరివరద శ్రీహరి||మం||
౩. సనాతనా- సర్వేశ్వరాయ- సత్యముగ మది నమ్మియుంటిని
పరమపురుషా — శుభకరాయ — పన్నగశాయి శ్రీహరి||మం||
4. విదురా అక్రూరవరదా - విశ్వరూపప్రదర్శనాయ
విజయపాలా - వీరలక్ష్మి - విన్నపం బాలింపుమా హరి ||మం||

64

(ఎంతో — చిదవాడమ్మా — గోపాలుడు) వలె.

ప|| శ్రీకృష్ణా-పరమాత్మా-దేవకీతనయా-దివ్యహారతిగొనుమా
అ|| శ్రీకరుణాకర - శ్రీరుక్మిణితోగూడి
శ్రీశృంగార — శ్రీకృష్ణ — స్వీకరింపుము వేగా ||శ్రీ||
1. పాహి ముకుందా — పాహి మురారే

పాహి అనంత నీ — పాదపంకజమ్ములకు ||శ్రీ||

2. భవ్యస్వభావ నీ — బాలారుక్మిణితోటి
వచ్చుకర్పూరంపు — నిత్యజయహారతీ ||శ్రీ||

3. కనకాంబరధరా — కౌస్తుభమణిధర
కరుణాలోలా హరీ —వీరలక్ష్మీనుత ||శ్రీ||

65

(శరణం భవ— కరుణామయ — కురుదీనదయాళో) వలె.

ప॥ కర్పూరహారతీ — కరుణాతో — గొనుమా
అ॥ కాళింగమర్దనా — కల్యాణగోపాలా ||క||

1. దీనాతిదీనాసై — వేడుచునుంటీ
వేడ్కతో బ్రోవుమా — వేణువినోదా
దీనరక్షకుడవు — దేవాదిదేవా ||క||

2. వసుదేవావరపుత్ర — వైకుంఠవాసా
వనమాలికాభరణ — వటపత్రశాయీ
వసుధామూపునదాల్చిన — వరహావతారా ||క||

3. పినపళ్ళపురమునా — వెలసియుంటివీ
బాలారుక్మిణి సత్య — భామాలతోనూ
వీరలక్ష్మీసన్నుత — వేణుగోపాలా ||క||

66

(ఇది న్యాయమా — శ్రీరామచంద్రా) వలె.

ప॥ హారతిచ్చెదా - శ్రీ - బాలగోపాల నీకు
అ॥ హారతిగైకొనుమా - అమరేంద్రవినుత
అసురసంహారక — అనుదినము జయం ||హా||

1. సాధుహృదయవాస — సత్యస్వప్రకాశ
సంతసంబునను — చక్కగాని — నీమోమునకు ||హా||
2. వైకుంఠపురవాసా — వటపత్రశయనుడ
పరమపావనమూర్తి — పాదపద్మములకు ||హా||
3. విశ్వసంరక్షక — వీరలక్ష్మీనుత
దరిజేర్చిరక్షింపు — దీనబంధుహరి ||హా||

67

(ఏమానినే చెప్పుదూ — యీ పెండ్లికొడుకుని చరిత) వలె.

ప|| మంగళహారతి దే—మన రాధికాలోలునకు— రాక్షసహరునకు
అ|| పదహారువేల — గోపికాలనెల్ల
పాలించి బ్రోచిన — బాలగోపాలునకు ||మం||
1. ఫణిరాజశయ్యపై — బాలారుక్మిణితోటి
పవ్వళించియున్న — పరమాత్మకృష్ణునకు ||మం||
2. కాళింగమడుగులో — ఘనమైనపాముపై
మర్దనజేసినా - మురళీశ్రీకృష్ణునకు ||మం||
3. పాంచాలి సభలోను - భంగమొందనాడు
అక్షయంబుగ వలు - వలిచ్చియున్నవారికి ||మం||
4. విశ్వరూపధారి — సృష్టిసంరక్షక
విజయలక్ష్మితోను — వీరలక్ష్మీసన్నుతునకు ||మం||

68

(శ్రీగోపాలా — పాహి — ముకుందపాహి) వలె.

ప|| జయగోపాలా — జయహారతిదే గొనుమా
అ|| జయహారతిదే — గొనుమా — జయహారతిదే - కృష్ణా ||జ||

1. రుక్మిణీమనోహర — రాధికలోలా — ధీరా
రాక్షసహరా —రత్నాలహారతిదే — కృష్ణా ||జ||
2. నిరుపమాసౌందర్యమూర్తి — నీనవ్వుమోమునకు
నిత్యజయా — నీరాంజనంబిదే — కృష్ణా ||జ||
3. కారుణ్యాలోల హరీ — కర్పూరహారతిదే
కరుణింపుమా — వీరలక్ష్మీ సన్నుత క్రిష్ణ ||జ||

69

(అనసూయాదేవికి — మంగళం — జయమంగళం — మంగళం) వలె.

ప॥ మంగళం—జయమంగళం—మంగళం—మాగోపాలకృష్ణునకు
అ॥ మంగళహారతి — మగువరుక్మిణికి
వనమాలాధరునకు — వైకుంఠ శ్రీహరికి ||మం||
1. వెలదులయిండ్లలో — వెన్న పాలు పెరుగు
దొంగిలించియున్న — దోమరహితు హరికి ||మం||
2. యమునానదిలోను — గొల్లభామలతోను
నౌకావిహరించిన — నందనందనహరికి ||మం||
3. బాల్యస్నేహితుడైన —పేదకుచేలునకు
అష్టైశ్వర్యమ్మొసగిన — యదుశ్రేష్ఠ హరికి ||మం||
4. వాసిగపినవళ్ళ — పురమున వెలసిన
వేణుగోపాలునకు - వీరలక్ష్మీసన్నుతు హరికి ||మం||

70

(సావిత్రి — వరమునుదయించెను పావనగుణ యీబాలికా) వలె.

ప॥ నందకుమార నీ — నవ్వుమోమునకు
హారతియిచ్చెద — గైకొనుమా జయ

అ॥ మధుసూదన నీ — మగువరుక్మిణితో — మంగళహారతి — చేకొనుమా ॥న॥

1. నీలవర్ణ నీవు — జాగుసేయకు — నిరుపమాన కారుణ్యనిధే
నిత్యము నీపదపద్మంబులకు—నీరాజనమిదె గైకొనుమాజయ ॥న॥

2. గోకులవాసా — గోపరిపాలా
తాపసవేష దయతోను — మునిగణసేవిత
ముద్దుకృష్ణనీవు — ముత్యాలహారతియిదెగొనుమాజయ ॥న॥

3. పన్నగేంద్ర — శ్రీ — పతితపావన — భక్తజనావన
పరమాత్మ — పార్థసారథీ — పరమకృపాకర
పచ్చలహారతి — యిదెగొనుమా జయ ॥న॥

4. సదయహృదయ నీ — సన్నిధిజేరితి
సరగున సత్కృపజూపుమయా
వీరలక్ష్మినుత — విజయాలక్ష్మితో — విజయహారతీ—యిదె గొనుమా జయ ॥న॥

71

(చిన్నికృష్ణ — చిన్నికృష్ణ — కన్నెలకృష్ణా) వలె.

ప॥ మంగళమని — మంగళమని — మంగళమనరే

అ॥ మంగళమని — పాడరే — మాగోపాలకృష్ణునకు—గోపాల బాలునకు ॥మం॥

1. గోవర్ధనగిరి నెత్తి - గోపగోవులను - కరుణతో
కాపాడిన మా - ఘనుడు కృష్ణునకు - కంససంహారునకు ॥మం॥

2. మన్నుతింటివని - యశోద దండనసేయగా
పదునాల్గుభు - వనములు నోటజూపిన
పరమాత్మకృష్ణునకు - పార్థసారథికి ॥మం॥

3. కాళింగమడుపులో - ఘనమైనపాముపై
మర్దనాజేసిన - కూమురళీధరునకు - ముకుంద శౌరికి ||మం||
4. దేవకీవసుదేవ - తనయు దేవాదిసేవ్యునకు
వీరలక్ష్మీమన్నికో చేటి - వైకుంఠవాసునకు - రామాంకలక్ష్మీకి ||మం||

72

(తొలినే - జేసిన పూజాఫలమూ) వలె.

ప|| కర్పూరహారతి — కరుణతో — గొనుమా —
కల్యాణగోపాల — కాంతరుక్మిణితో
అ|| మందరగధర — సుందరసుకుమార
రాధారమణా — కరుణాభరణా ||క||
1. దేవకినందన — దీనజనావన
ద్వారకవాసా — కీర్జనావన
మంగళమొనగుమ — నవనీతచోరా
మాలతిమల్లెలతో — మరిసురిపూజిస్తు ||క||
2. వాసుదేవా — వరపుత్రరత్నమా
వామనమూర్తి — వసుధోద్ధారక
విశ్వంభరధర — విజయాగానలోనగుమా
వీరలక్ష్మీమనన్నుత — నిజమూలలక్ష్మితో ||క||

73

(వరదానవళుల — వార్ధిచంద్ర - జోలలందరా) వలె.

ప|| బాల-గోపాలక్రిష్ణ-హా-గొనుమా-జయా-హారతిగొనుమా
అ|| పరమపురుష - పావనచరితా ఆ, ఆ, ఆ, ఆ, ఆ
బాలగోపాలక్రిష్ణయ్య - హారతిగొనుమా - జయా ||బా||

1. యమునావిహార - యశోదనందకుమారా
నారదగానప్రియా - హరీ నామనవినోదమా ||జా||
2. ఆగమాంతసంచారుడ - ఆనందమోహన
వీరలక్ష్మీసన్నుత - శ్రీ - విజయహారతీ ||జా||

74

(ననుబ్రోవర - శ్రీమన్నారాయణ - రేగా) వరి.

ప|| మంగళమిదె - గొనుమా - మధుసూదన హరే
అ|| సుందరసుకుమార - సుజనజనావనా ||మం||
1. దీనదయాకర - మందరగిరిధర
బృందావనలోల - భుజంగశయన - హరీ ||మం||
2. కరుణాపావన నీకు - పదములే మదినమ్మి
ప్రార్థించియిచ్చెద - పుండరీకాక్షుడ ||మం||
3. విశ్వంబరధర - వినుతగుణాకర
వీరలక్ష్మీప్రియుడు - విజయ విజయలక్ష్మితో వేగ ||మం||

75

(బ్రోవ భారమా - రఘురామా) వరి.

ప|| జాలమేలరా - రాధాగోపాలక్రిష్ణ
అ|| జగమేలే గోపాలా - జయహారతిగొన
1. నీలమేఘవర్ణ — నిరుపమసౌందర్య
నీనానారూపములకు — నీరాజనమిదెగొను ||జా||
2. వనవిహారు వేళా — గోపికాలనల్లా
పాలించి యేలినా — పరమమంగళమూర్తి ||జా||

3. విశ్వసంరక్షక — వినుతగుణాకర
వీరలక్ష్మీపోష — విజయహారతిగొన ||జా||

76

(శ్రీరామపాదమా - నీకృపజాలునే) వలె.

ప॥ జయజయ—హారతీ — సారంగపాణికి — సతతంబును జయ్‌జయ్
అ॥ వనమాలాధరా — వైకుంఠవాసా
వామాంకలక్ష్మితో — వాసుదేవదయానిధికి ||జ||
1. కర్పూరహారతి — కరివరదా హరీ
కరుణతో — బ్రోవుము — గరుడవిహారా
పరమపురుష — నీ — పదకమలములకు ||జ||
2. గోపికాలోలా — మునిజనపాలా
మొరవినవేలా — మురళీలోలా
వీరలక్ష్మీసన్నుత — శ్రీ — విజయగోపాలునకు ||జ||

77

(మాసీతారామా — శుభవాలకించుమా) వలె.

ప॥ మంగళహారతిదే — శ్రీకృష్ణా — జయ
అ॥ మానసంరక్షక — మానినీమణిగూడి
మానసమున — ఆనందముతో జయ ||మం||
1. అండజవాహన — అసురసంహారక
సురలను రక్షించిన — సుందరసుకుమార ||మం||
2. దశవిధరూపక — శశిధరపూజిత
శంఖచక్రధర — శాంతమూర్తి నీకు ||మం||

౩. విశ్వసంరక్షక — వినుతగుణాకర
విన్నపమాలించి — వీరలక్ష్మికి యిచ్చే ॥సం॥

78

(రామా — వందనం — రఘువంశనా — సేతుబంధనా) వలె.

ప॥ జయహారతీ — దశరథతో గొనూరా
ఉరగశయనా — ఉశిరిక్రిష్ణమ్మ
అ॥ గజ్జెలందెలు — గళ్ళుగళ్ళునా
వేగామేరారా — వేడుచుంటినే ॥జ॥

1. పద్మబాంధవా — వలుకావేమిరా
భక్తపాలనా — పార్థసారథీ ॥జ॥

2. మోహినీవేషా — మురళీలోలుడ
నవరత్నభూషితా — నారదసన్నుతా ॥జ॥

3. దీనాబాంధవా — కరుణాలావణా
క్షీరాసాగరా — శయనా — శ్రీహరి ॥జ॥

4. శ్రీవాసుదేవా — శ్రీకరుణాకరా
వీరలక్ష్మివినుత — శ్రీహరీ ॥జ॥

79

(పాహిమాం — వరగుణశీలాయని — పిలిచినపలుకవేమిరా) వలె.

ప॥ నందగోకులబాలకృష్ణా — జయహారతిఇదె — గైకొనుమా
అ॥ నారదగానలోలా — నవనీత దధిచోరా
రాధామనోహరక్రిష్ణా — రత్నాలహారతిదే ॥నం॥

1. గోవర్ధనగిరిధారీ — గోవింద — గోపరిపాలా

గోపాల — బాలకృష్ణా — కల్యాణగోపాలా ||సం||

2 మురళీమోహనకార — ముకుంద — మాధవ — శౌరీ

కంసాసంహార కృష్ణా — కాళింగమర్దన హరీ ||సం||

3. దేవకీనందన — సుకుమార — ద్వారకవాసా — జనార్దనా

దేవాదిదేవా — కృష్ణా — వీరలక్ష్మీసన్నుత — హరీ ||సం||

80

(సర్వమంగళనామా — సీతారామా — రామా) వలె.

ప|| హారతిగైకొనుమా — దేవా — దేవా — దేవా

అ|| దేవదేవా — దీనాబంధూ — క్రిష్ణా — క్రిష్ణా

1. సారసాక్ష — సన్నుతాంగ — సారంగపాణీ

సకలహృదయువి — హర హరీ — కృష్ణా — కృష్ణా ||హా||

2. గోకులాబృందావనలోలా — గోపాలక్రిష్ణా

నందకుమార — నవనీత చోరా — క్రిష్ణా — క్రిష్ణా ||హా||

3. విశ్వమోహన — విజయపాలక

విజయలక్ష్మీలో - వీరలక్ష్మీసన్నుత - శ్రీకృష్ణా - కృష్ణా||హా||

81

(భక్తజనపాలా — సుశీలా — పరమపావనా) వలె.

ప|| హారతిదేగొనుమా - దయాపర - బాలక్రిష్ణయ్య - కర్పూర

అ|| ఆదిమధ్యాంతములు లేక - అంతటానిండి

యుండిన — ఆనందస్వరూపా - శ్రీహరీ ||హా||

1. పక్షిరాజువాహనుడవై - వేగాతమువచ్చిన శ్రీహరీ

పన్నగశాయీ-సర్వసాక్షాత్మ - కలుకవది నేలా - దయతోనూ||హా||

2. శంఖచక్రపీతాంబరాధరా - శ్రావణకేయా - శబరినేలిన
సీలవర్ణుడ - జాగేలా - నిత్యమంగళా — నీరాంజన ||హా||
3. కరుణాలోలా — భక్తపాలా
అనిలతనయునకు — అభయమొసగిన
మోహినీవేషా—మునిపోషా— మురళీకృష్ణ—ముత్యాల ||హా||
4. పాలకడలీశయనక్రిష్ణా — వీరలక్ష్మీ సన్నుతా హరీ
విజయలక్ష్మీ తో—విజయాధరా—విజయహారతీ—కరుణానిధే ||హా||

82

(పియ్యాపురాలా - వో - వయ్యారిలోలా) వలె.

ప|| పాహి ముకుంద — పాహి మురారీ — పాహి గోపాలక్రిష్ణా
అ|| పాహి పరమాత్మ నీ—పాదపద్మములకు—వచ్చులహారతిదే ||పా||
1. నటనసూత్రధారీ - నందగోకులవాసా
నారదమునివందిత — సుందరసుకుమారా
బృందావనలోలా — గరుడగమనా హరీ ||పా||
2. దివ్యాంబరధరా - దీనబంధూహరీ
ద్వారకపురిపాలక - దోషములెంచకుమా
దాసాజనార్దన - దయతో బ్రోవుమయా ||పా||
3. వేదమయా పరమా - నందసాగరా
వేణుగానలోలుడ — విశ్వంభరాధరా
విజయగోపాలక — వీరలక్ష్మీసన్నుతా ||పా||

83

(తిలకము దిద్దరే - తీయగ - కోరిక) వలె.

ప|| హారతి యివ్వరే — గోపాలకృష్ణునకు
అ|| అతివ శ్రీకృష్ణునికి — అనుదినంబును జయా ||హా||

1. కరిరాజు మకరికి చిక్కి — కావుమా హరియన
గ్రక్కున బ్రోచిన — కలుషసంహారునకు ||హా||
2. పసితనమందున — పాలీయవచ్చిన
పూతకిప జంపినా — పుండరీకాక్షునకు ||హా||
3. చిన్నప్రాయంబున — శ్రీహరి హరీయన
ప్రేమతో ప్రహ్లాదుని — బ్రోచినా — ప్రభువునకు ||హా||
4. పాంచాలి సభలోను — పాహి కృష్ణ యనగ
అక్షయవలువలు — అట్టె యొసగినహరికి ||హా||
5. విశ్వమంతను — కుక్షినినింపిన
వీరాధివీరునకు — వీరలక్ష్మీనన్నుతునకు ||హా||

84

(బ్రోవసమయా— మిదే - రామయ) వరె.

ప|| జయహారతీ — దయతో గొనుమా — జగన్మోహినీ కేశవా
అ|| సనకసనందనులు — సన్నుతింపుచుండ
సఖియశ్రీలక్ష్మితో — సరసిజాదళనేత్ర ||జ||
1. దైత్యుల వధియింప — దశరూపములు దాల్చి
ధరణిజనులబాధన్ — దయతోను బాపితివి ||జ||
2. అమృతకలశంబు — ససురుల కేజాపుచూ
దేవతల కొసగిన — దేవాదేవుడవే ||జ||
3. పాలకడలిశయనా — పరమపురుష — వరద
ప్రత్యగభిన్నాత్మ — పాలించి బ్రోవవే ||జ||
4. సీదుపాదములలో — నిమిడియుండెగంగ
ధ్యాయినివాసుడవై — రాజిల్లుచుంటివే ||జ||
5. గరుడగమన హరీ — కలుషసంహారక
కర్పూరహారతీ — వీరలక్ష్మి యిచ్చె ||జ||

85

(పవళింప వేగారమ్మా - పద్మనేత్రి సీతతో) వలె.

ప॥ హారతిదే — శ్రీ కొనుమా — మురళీగోపాలకృష్ణ
అ॥ ఆదిమధ్యాంతరహితా — అవనిజనాధారా ॥హా॥

1. రాధామనోహరా — రమ్యగుణాకరా
రక్షింపుమయ్య — క్రిష్ణ — రాజరాజా గోపాలా ॥హా॥
2. పదహారువేలా — గోపికలానెల్లా
పాలించి యేలినా — పరమాదయానిధే ॥హా॥
3. ఖగవాహనావిహారా — శ్రీకరుణాకరా
లోకసంరక్షకా — లోపములెంచకుమా ॥హా॥
4. దీనదయాపరా — దివ్యమంగళరూపా
ద్వారకపురిపాలనా — దైత్యసంహారకా ॥హా॥
5. కోటిసూర్యప్రకాశకా — కొనిసూడతరమా నిను
వీగలక్ష్మీసన్నుతా — విజయాలక్ష్మితోనూ ॥హా॥

86

(సరిసరి నీ — సరిదైవము — లేదని — మరిమరివేడుచుంటినిరా) వలె.

ప॥ కొనుమిదె హారతిదే — గోకులవాసా
అ॥ బృందావనలోలా — గోపాలాబాలా — తులసీవనమాలీ ॥కొ॥

1. పరమపురుష నీ — పడతిరుక్మిణితో
పరమళహారతియిదే — పరమాత్మకృష్ణా — పాలనసేయగదే ॥కొ॥
2. సర్వోత్తమాయు — సర్వాధారా — సరగునాబ్రోవుమయ్యా
సద్గుణధామా — సారసదళనేత్ర — సచ్చరిత్రా ॥కొ॥
3. సన్నగళయున నీ — పదములే పూజింతు

కరుణింపుము దేవా— కారుణ్యాలోలా— కాచియుంటిని నిన్ను
4. దీనజనావన — దేవకీనందన
దీపహారతి దే — దివ్యాంబరధారీ
సుందరసుకుమారా — సుశరీరా — వీరలక్ష్మీమనస్సంచారా ||కో||

87

(ఎన్నగాను - రామభజన - కన్న మిక్కిలున్న దా) వలె.

ప|| మంగళమిదె — గైకొనుమా — సుందరసుకుమారక్రిష్ణా
అ|| మంగళస్వరూపా — కౌస్తుభమణితో గూడి
మాయామానుషవేష — సుగుణమోహన మురజనకా ||మం||
1. నందనందన — పాపభంజన — నగధరా గోపాలక్రిష్ణ
నారదాది హృదయనివాస — మధురాపురీనివాస ||మం||
2. బృందావనవిహార — రాధామనోహరా భక్తమానసచోరా
భవభయహర — పావనశ్రీహరీ ||మం||
3. నిగమాంతవేదవేద్య — నీరజేక్షణ నిఖిలపోషా
వీరలక్ష్మీహృదయనివాస — విజయలక్ష్మీతోనుగూడి ||మం||

88

(భారతమాత - ఈశాన్యలగతి - కనకమ్మా) వలె.

ప|| మంగళమనరే— మారాధాకృష్ణులకు— జయమంగళమనరే
అ|| మంగళమనిపాడరే — మా రాధాగోపాలునకు ||మం||
1. వెలదులయిండ్లలోను — వెన్న పాలు ముచ్చిలించి
బాలురతో భక్షించిన — ఫణిపతిశాయునకు ||మం||
2. చాణూరముష్టికులను—శిరసుల ద్రుంచి—సృష్టిసంరక్షించిన
సుందరసుగుణాకరునకు ||మం||

3. కంసునిబరిమార్చి యా — కన్నతల్లిదండ్రులకు
కష్టములు తొలగించిన — కరుణార్ద్రహృదయునకు ||మం||
4. శ్రీహరి తనపతి యగుటకు — శ్రీరుక్మిణి పరితపింప
ప్రేమతో పెండ్లాడిన మా — ప్రేమస్వరూపునకు ||మం||
5. పదునాల్గుభువనంబుల — కుదురుగ కుక్షిని ధరించిన
దేవాదిదేవుని మా — దివ్యప్రభావునకు ||మం||
6. నీలమేఘశ్యాముడు — నిరుపమసౌందర్యమూర్తి
నిత్యానందమురారికి — వీరలక్ష్మీనన్నుతునకు ||మం||

89

(ఎంతవేడుకొందు — రాఘవా) వలె.

ప|| మంగళంబిదే — మధుసూదనా — హరే
అ|| సన్నుతాంగ శ్రీ — సఖి సత్యభక్తులతో — జయ ||మం||
1. కందర్పకోటి — సౌందర్య శ్రీహరీ
ఖగవాహనవిహార — కరుణాజాపురంగా ||మం||
2. నందనందనా — పాపభంజనా
శ్రితజనపరిపాలా — శ్రీపాండురంగా జయ ||మం||
3. పక్కుభాయినీ — పరగునబ్రోవవె
సంతసముతో నీదు — సేవా యొసంగు రంగా జయ ||మం||
4. భక్తవరుల నెందరినో — బ్రోచితివే
పావనశుభచరితా — పరమాత్మ — శ్రీరంగజయ ||మం||
5. మంగళాలయ — మాధవా మురారే
వీరలక్ష్మీహృదినివాస — శ్రీరంగ జయ ||మం||

90

(తల్లి నీ — కిటగో — హారతి — సీతమ్మతల్లీ) వలె.

ప|| హారతీ గైకొనుమా — హరీ — అరవిందలోచనా

అ|| అతివ శ్రీలక్ష్మితోను — అచ్యుతా అనంత పాహి ||హా||

1. గోవర్ధనపర్వతంబు — గొడుగుగ చేతను ధరించి
గోపగోపులనెల్ల — కరుణతో — కాపాడినావహరీ ||హా||

2. యోగసంరక్షక — యాదవ కుల భూషణా
ధరణిధరా జాలమేల — దయతోను బ్రోవు హరీ ||హా||

3. దేవాదిదేవ నీదు — దాసురాలగు వీరలక్ష్మి
దాపుజేరి వేడుచుండె — దాశరథీ దయతో వేగా ||హా||

91

(పారిజాతపు పూల — బంతుల బాలకృష్ణుడాడెనే) వలె.

ప|| మంగళంబిదె - గైకొనుము - లక్ష్మీపతే - నారాయణా

అ|| లోపములు మది నెంచ కాత్మపరాయణా — కరుణాకరా ||మం||

1. నారదాదిమునీంద్రవందిత — నందనందన సుందర
సాధుహృదయనివాస — సజ్జనపోష — శ్రీకరుణామయా ||మం||

2. గానలోల ముకుంద — మాధవ — గరుడగమన పరాత్పరా
శ్రీధరా — అనంతరూపా — సేవగైకొని బ్రోవరా ||మం||

3. నిన్ను వర్ణించుటకు వశమా - నీరజేక్షణ - శుభకరా
నన్ను తాంగ - సజ్జనావన - సాధులోకశరణ్యమా ||మం||

4. మోహనాంగ ముకుంద కేశవ-మోక్షదాతా-మురహరే
వీరలక్ష్మీహృదయవాసా - సద్గుణా - సర్వేశ్వరా ||మం||

92

(రామా - రఘువంశసోమా - రారా - (బ్రోవరా) వలె.

ప॥ కృష్ణా గోకులసంచారా - కూరిమితో నూ

అ॥ హారతి దే - గైకొనుమా - అతివ రుక్మిణితో ॥కృ॥

1. మునిజనపూజితుడ - మురళీ మోహన
ఖగవాహనసంచారుడ - కరివరదా - కృష్ణా ॥కృ॥

2. గోపకామానసహర - కోమలహృదయ
గోకులాబృందావనలోలా - గోవర్ధనధారీ ॥కృ॥

3. యశోదనందకుమార - యమునావిహార
వీరలక్ష్మీసన్నుత - శ్రీ - యాదవావరకృష్ణా ॥కృ॥

93

(బంతులాడ - రార - వేగా) వలె.

ప॥ మంగళము గైకొనుమా - మాకునీమనోహర

అ॥ మారజనకా ధీర - మగువ - శ్రీలక్ష్మీతో నూ ॥మం॥

1. దేవాదిదేవ - రామా - దివ్యసుందరాకార
కారుణ్యగుణా ధీరా - కమలాబాంధవ హరీ ॥మం॥

2. నందనందన రామా - నవరత్న భూషితాకార
సుందరమోహనరూప - సుదతీతో విజయు ॥మం॥

3. వినుతగుణాకర - వీరలక్ష్మీసన్నుత
నీలమేఘశరీరా - నిరుపమసౌందర్యలోలా ॥మం॥

94

(రామా - నను గావవా - (పేమజేదటరా) వలె.

ప॥ పాండురంగమూర్తి - పచ్చలహారతి దే

అ॥ పడతిరుక్మిణితో - పరమాత్మ గైకొనుమా ॥పాం॥

1. నళినదళేక్షణ హరీ - నారదాదిమునినన్నుతా ఆ
ఆ నామదేవప్రియా - నామసవిగ్రహ సుమా ఆ, ఆ, ఆ ॥పాం॥
2. భక్తులాపాలిటి - పరమదయానిధే - ఎ, ఎ
భవభయాపహారి నీదు - పదసేవ యొసగుమా ఆ, ఆ, ఆ ॥పాం॥
3. పాలకడలిశయనా - పద్మమాలాధరా - ఆ, ఆ
విజయసంరక్షక - వీరలక్ష్మీసన్నుతా - ఆ, ఆ, ఆ ॥పాం॥

95

(ఎవ్వారోరి — బాలలార — ఎఱిగింపుమా రాజుతోను) వలె.

ప॥ మంగళంబిదే - గొనుమా - పుండరీకవరద
అ॥ పండరిశ్రీరంగనాథ - భామరుక్మిణితోను ॥మం॥
1. పురాణపురుషుడ - పురంధరవిఠలా
పూజింతును పాదములు - బృందావనలోలాహరీ ॥మం॥
2. భక్తమణుల నెందరినో — పావనుల జేసితి వే
భారమంతనీదేసుమీ — పరమాత్మ — శ్రీపాండురంగ ॥మం॥
3. విశ్వము నంతయు — ఈ శక్తిని ధరియించిన
వీరాధివీరుడ — వీరలక్ష్మీసన్నుత ॥మం॥

96

(సేవు — మనమందరముగూడి — పాడుదము — పరమేశుని) వలె.

ప॥ పండరిశ్రీరంగనాథ — పరిమళాహారతిదే
అ॥ భక్తవత్సల — పరమపురుష — పడతిరుక్మిణితోగొను ॥పం॥
1. శేషశయన — చంద్రవదన — సేవగైకొని బ్రోవుమా
నీలవర్ణ జాలమేలను — నిఖిలలోకపూజితా ॥పం॥

2. తుంబురగానవిలోలా — శృంగార మోహనా
తుకారామదాసపోషక — తులసీదాసనన్నుతా ||మం||
3. సతతమూ నిను వేడుచుంటిని — సర్వలోకశరణ్యా మా
సజ్జనప్రియా — శాంతరూపా — వీరలక్ష్మీనన్నుతా ||మం||

97

(చెలియ యీవనాములో — చెండ్లను ఆడుదమే) వలె.

ప|| మంగళహారతిదే — రంగ నీకిదే - జయా
అ|| బంగరుపళ్ళెముతో — పచ్చకర్పూరంపూ ||హా||
1. నీసరిదైవము — నేనెందుగాననూ
నిన్నె నెఱనమ్మితినే — నీరజనాభా జయా ||హా||
2. దోషరహిత నా — దోషము లెంచకుమా
దోసిలొగ్గి వేడుచుంటి — దాసజనవరదా — జయా ||హా||
3. పండరీపురావాస — పరమాత్మ శ్రీరంగా
పావనముగు నీ — పదపద్మములకు జయా ||హా||
4. జయ, జయ, శ్రీరంగా — జయజయా పాండురంగా
వీరలక్ష్మీనన్నుతి — విజయలక్ష్మితో జయా ||హా||

98

(మధురానగరిలో — చల్లనమ్మబోదు) వలె.

ప|| మంగళహారతి — రంగ నీకిదే జయా
అ|| మంగళాలయా — ధరణీధరాలయా ||మం||
1. సక్కుబాయికి — సాక్షాత్కరించి
సేవలొసగిన — శాంతమూర్తివి ||మం||

2. తుకారాముని — తులసీదాసుని
దయతో బ్రోచిన — దశావతారునకు ||మం||

3. వాయువాహనా — వసుధోద్ధారక
వటపత్రశాయి — వాసుదేవాయ నీకు ||మం||

4 పురాతనపురుషా — పురందరవాసా
చక్రగధాధర — సత్యసంధాయకు ||హా||

5. విశ్వరూపకా — సృష్టిసంరక్షక
వీరలక్ష్మినుత - విజయలక్ష్మినుతా ||హా||

99

(మీనాంబా నీముద్దుతనయుని - ప్రేమతో జూడుమా) వలె.

ప॥ మంగళకర శ్రీ — పాండురంగ నీకు — మంగళహారతి జే
అ॥ కరుణానిధే — కాంతనుగై కొనుమా ||మం||

1. పక్షివాహనా— పరమపావనా— చక్రగదాధర—సర్వేశా
సకలహృదయవాస — నిత్యము నీపదపద్మంబులకును
నీ రాజనమిదె ||మం||

2. నిమిషమైన నిను — మరువకుండగా — నీకృపజూపుమా
పరమాత్మ — పావనగుణధామ — పాలింపుమ— పచ్చల
హారతి జే ||మం||

3. శ్రీకరుణాకర—భక్త పరాకుర—దయతో బ్రోవుము మా—
దయానిధే ||మం||
పాండురంగమూర్తి - పరిమళహారతి జే
గొనుమా — వీరలక్ష్మిసన్నుత — శ్రీరంగా ||మం||

100

(బంతులాడెనే — పశుపతి — సంతసమున గౌరితో) వలె.

ప॥ మంగళహారతి దే — మానినీమనోహర — జయ

అ॥ మారగణా —గుణాభరణ కరుణించి గైకొనుమా ॥మం॥

1. మోహనమురళీధరా — మోహినీవేషధరా
మోక్షప్రదాయక నీముద్దుమోమునకు ॥మం॥

2. సత్యభామాప్రియా — నన్ను గాంగ — శ్రీహరీ
సంతసముతో నీదుపాదపద్మములకు — పచ్చలజయా ॥మం॥

3. గరుడగమన శ్రీధరా — కరుణతోను బ్రోవరా
వీరలక్ష్మీసన్నుత శ్రీ — విజయలక్ష్మితో జయా ॥మం॥

101

(రమారమణ గొనుమా — జయహారతి — ఇదిగొనుమా) వలె.

ప॥ హారతి — గైకొనుమా — శ్రీ — గో — పా — ల
ఇదిగొనుమా జయ

అ॥ అహల్యపావన — అవనిజనాధార
సుందరహారతి — సుజతీరుక్మిణితో ॥హా॥

1. కరివరదా — కరుణామయా — కరుణతో బ్రోవుమయా
కాళింగమడుగులో — ఘనమైన పాముపై
మర్దనజేసిన — ముద్దుల శ్రీహరీ ॥హా॥

2. మందరగిరిధర — మణిభూషణాకరుడ
మన్నుతిన్నావని — మాత దండింపంగ
పదునాల్గుభువనాముల్ — నోటజూపిన హరీ ॥హా॥

3. పురాతనపురుషుడా - బృందావనలోలుడ

పూతనసంహార - పుండరీకాక్షుడ
మద్దులకూల్చిన — సాధన — శ్రీహరీ ||హా||

4. ఆనంద - ముకుందా - ఆశ్రితసంరక్షక
అమృతకలశంబు — అసురులకే చూపుచు
సురులకు నొసగిన — సుగుణభూషణ హరీ ||హా||

5. పరమాత్మ — పాలించు — పరమపురుష వేగ
పాంచాలి సభలోను — భంగ మొందిననాడు
అక్షయంబుగ వలువ — లొసగిన శ్రీహరీ ||హా||

6. గోవింద — మురళీధర — గోపికామనోహర
గోవర్ధనమునెత్తి — గోపగోపులనెల్ల
కరుణాతో — బ్రోచిన — వీరలక్ష్మీనుత ||హా||

102

(వచలింప - వేగరమ్మి - పద్మనేత్రి - సీతతో) వలె.

ప|| హారతి దే — గైకొనుమా - క్షీరాబ్ధి — శయనా
అ|| శ్రీలక్ష్మితో గూడి - స్వీకరింపుము - జయా ||హా||

1. సర్వలక్షణాయు - సత్యధర్మపరాక్రమాయు
సర్వేశ్వర - సర్వోత్తమ - సత్యరూప హరీ ||హా||

2. పురాతనపురుషా - పురందర వాసా
బృందావనలోలా - పురుషోత్తమ శ్రీహరీ ||హా||

3. గోపికాహృదయాపహార - కోటిమన్మధరూప
పద్మమాలాధర - పరమపురుష హరీ ||హా||

4. రమ్యగుణాకర - రాజీవలోచనా
రమణీమోహనాకారా - రాధామనోహర హరీ ||హా||

5. వాసుదేవాయ నిన్ను - వర్ణింప వశమా
వీరలక్ష్మీసన్నుత - విశ్వమూర్తి శ్రీహరీ ||హా||

103

(నవ్వోవస్తున్నది – కృష్ణమూర్తి – నీనడతలు విన్నంత) వలె.

ప॥ పరాకేలనూ - హారతిగై కొను — పరమపురుష - పరదా

అ॥ దరాకరింపకు — నీరాజనమిదే — నిత్యసుందరాంగ హరీ ॥ప॥

1. నరనారాయణ — నటనసూత్రధర — సందునినుకుమార
నారదవందిత — చరణములకు నే — నవనీతపుహారతు
లర్పించితి ॥ప॥

2. మురళీమోహన — ముకుంద మాధవ
ముద్దుబూరమునకును — రద్దులేలయా
రత్నలహారతి — రమణితోడ గొనుమా దేవా ॥ప॥

3. సాధువ్రాతము — సంతాపమడంచి
విజయహారతి — ఇదెగొనుమా — విశ్వమోహన
విజయభాస్కర — వేదవేద్య — వీరలక్ష్మీసన్నుతా ॥ప॥

104

(కేశవ నామావళి మంగళ హారతి,

(రాగ - తేలుగోపాలా — రాజితసద్గుణజయశీలా) వలె.

ప॥ హారతీ—గైకొనుమా—కృష్ణ—కృష్ణ—కృష్ణ—శ్రీకేశవా

అ॥ నందనందన — నరధరవందిత — నారాయణా — మాధవ
వేవేగా ॥హా॥

1. గోకులావృందావనలోలా — గోపరిపాలక — గోవింద
విజయధరా — వినుతగుణా — విజయములొసగుము —
విష్ణువు వేగా ॥హా॥

2. మందరాధర — మురహర — మధుసూదన
మూమన విగోను — కరుణమయా
కరివరదా — కరుణతో బ్రోవుమా త్రివిక్రమా వేగా ॥హ॥
3. వరాహరూపా—వసుధోద్ధార — వనమాలాధర — వామనా
శ్రీలక్ష్మీహృదయేశ—శిశుపాలన—శ్రీధర వేవేగ ॥హ॥
4. మంగళరూపక — మానవనాయక
ఉరగశయన శ్రీ — హృషీకేశ — పరమాత్మ
పాలించు పక్షీంద్రవాహనా — పద్మనాభా వేగ ॥హ॥
5. దానవమర్దన - దశావతార
దయజూడుమా — దామోదర
సర్వేశా — సతతము — సేవించెద — సంకర్షణ వేగా ॥హ॥
6. వనచరపోషక — వారధిబంధన
వందనములు గొను — వాసుదేవా — భవదీయా
పదసేవ ప్రేమతో చేయనగుము — ప్రద్యుమ్న వేగా
7. అనాథనాథ! — ఆర్తశరణ్యా — ఆదరింపుమా — అనిరుద్ధా
పురాతనహార-పుండరీకాక్ష - పూజింతును- పురుషోత్తమ వేగా ॥హ॥
8. ప్రేమతో ప్రహ్లాదుని-బ్రోచిన-నారదగానలోలా-నారసింహా
అండజవాహన-అహల్యాపావన- ఆర్తరక్షణా- అచ్యుత వేగా ॥హ॥
9. జలచరరూపక— జగద్వంద్యనా— జంతువులోనగుమా—
జనార్దనా
నగధర సిరి—నమ్మితిని—హృదయవిహారా—ఉపేంద్ర వేగా ॥హ॥
10. నిరుపమాన — సీతాసుగత్నములు
ఆర్చిత్రాసితిని — కృపజూడు — మురళీధరా
విజయరథధరా — వీరలక్ష్మీనుత — హరే — శ్రీకృష్ణా ॥హ॥

105

(మీనాంబ — నీముద్దులశిశయుని క్షేమము జూపింపు) వలె.

ప॥ మంగళకర - శ్రీసత్యనారాయణ - మంగళహారతిదే

అ॥ దయానిధే — కరుణతో — గైకొనుమా ॥మం॥

1. దీనబాంధవా—లోకపూజిత —లోపములెంచకుమా—
లోకేశా
దివ్యలోకవాస — పరమాత్మ — పావనశుభచరితా ॥మం॥
2. సత్యముగల — సత్యనారాయణ
వరగుణ బ్రోవుమయా — సర్వేశా — సర్వాధారుడ
నిత్యమంగళా — నిరజేతుణా
నిను మదినమ్మితి - నీమహిమల్ వ - ర్ణింపగ నాతరమా ॥మం॥
3. అన్నవరంబున — అతివలక్ష్మితో — గిరిపై వెలసితివి
విజయధరా — విజయము లొసగుమయా — విరలక్ష్మి
హృదయనివాసుడ ॥మం॥

106

(మంగళంబిదే — మహాత్మ — గైకొనదే) వలె.

ప॥ సత్యనారాయణ — స్వామి నీకిదే హారతీ

అ॥ స్వామి నీకిదే హారతీ — సదయహృదయ — సత్యవతితో
గొనుమా ॥స॥

1. నారదాదిమునులు — నమ్మి సేవింప —
జతతోను బ్రోచితివి —దయానిధే-దరిజేర్చి రక్షింపుమా ॥స॥
2. సత్సోత్త్రమాయ — సత్యస్వరూప — సర్వేశ్వరా విజయా
సజ్జనపాల — కరుణతో బ్రోవుము మా ॥స॥

3. అన్నవరమున — అతివలక్ష్మితో — కొండపైన వెలసియున్న
కోమలాంగా — కోటిసూర్యప్రకాశా ||వ||
4. వీరాధివీరా — విశ్వపాలా — వీరలక్ష్మీసమేత
వీరవెంకటస్వామి నీ — కిదే హారతీ ||వ||

107

(సాకసులాను — కనుపడ వేమి — ఇంత కన్నాదరాయుట) వలె.

ప|| స్వీకరింపుము — హారతిదే శ్రీసత్యానారాయణస్వామి
కూరిమితో
అ|| ఆదిమధ్యాంతరహిత ఆనందసుందరమూర్తి-అనుదినమును ||స్వీ||
1. సత్యధర్మవ్రతాయ — సచ్చిదానందస్వరూపా—సనాతనాయ
సత్కృపజూపుము — సర్వాధారా ||స్వీ||
2. కల్యాణమూర్తి నీవెంతో - కరుణాత్ముడవని
కథలెన్నో వింటి - కమలాదళనేత్ర - కరుణజూపుమా ||స్వీ||
3. అన్నవరముకొండపైన - అతివలక్ష్మితో వెలసియుంటివి
అనాథపరిపాలా - ఆర్తశరణ్యా ||స్వీ||
4. వీరలక్ష్మిహృదయవాస - వీరవెంకటసత్యానారాయణ
స్వామి - లోపములెంచకుమా - వేగబ్రోవుమా ||స్వీ||

108

(నను పాలింప నడచివచ్చితివో) వలె.

ప|| పరిమళ - హారతీ - పద్మావతితో - కూడి
అ|| శ్రీనివాసమా - స్వీకరింపుమా వేగా ||ప||
1. ఆదిదేవా నీ - నాశ్రయించితినంటి
ఆనందగోవింద —ఆర్తశరణ్యా వేగా ||ప||

2. దీనజనులను బ్రోవ - దిక్కు నీవేయని మదినమ్మి
యుంటిని - మనవాలకించి - మంగళా మొసగుము వేగా ||వ||
3. వరమునమంగళమూర్తి - భవభయహారణా
భవదీయపాదసేవా - భాగ్యమొసగుము వేగా ||వ||
4. సర్వేశ్వర నిజరూపా - సత్యస్వరూపా
వీరలక్ష్మీహృదయవాస - చిద్విలాస - శ్రీనివాసా వేగ ||వ||

109

(రాగ న్యాతకేదారి — అంగనమణి) వరస.

వ|| హారతీ యిచ్చెదరా - రమణా - రమణా - వేంకటారమణా
అ|| హారతీ యిచ్చెదాను - అనుదినమందున
అళ్ళేలుమంగతో - అవధ్యానవు నీకు ||హా||
1. అభయహస్తము యిచ్చి - ఆదుకొనుచుస్వామి
అత్రేయుంచియుంటివి - అనుదినమునను ||హా||
2. మంగాపురినివాసా - మణిమయాలంకార
మంగళాంబ గోముమా - సుందరశరీరా ||హా||
3. ఏడుకొండలపైని - వెలయుచునుంటివి
ఏమానికోసియాడుదూ - ఏలనీమహిమన్ ||హా||
4. శ్రీనివాసా నిన్ను - చాలా నమ్మియుంటి
వీరలక్ష్మీనుత - విజయనరసింహ ||హా||

110

(పీలాగు — దండింతు నీకి) వరస.

వ|| హారతి యిడె నీకు - రమణా — రమణా —
ఆనందమూర్తి — అనుదినమునను
అ|| దేవా దయాకర- రమణా- దీనాలబ్రోచేటి- దివ్యప్రభావా ||హా||

1. ఎంతో మహానుభావుడవు — ఏడుకొండలపై నీవు
వెలసియుంటివి - ఎంతో నిను మది నమ్మియుంటిని
వీరలక్ష్మీసమేతా - శ్రీ వెంకటేశా ||హా||

111

(భక్తజనపాలా - కరుణాకర - పావననామా) వలె.

ప|| హారతిదే - గొనుమా - శ్రీరమణా - వెంకటరమణా
అ|| అలమేలుమంగతో హారతిగొని గొనుమా ||హా||
1. ఆదిమధ్యాంతములు లేకి - అంతటనిండియుండిన
అఖిలాండనాయక - అనంతశయన హారతిదే గొనుమా
శ్రీరమణా - వేంకటరమణా - అలమేలుమంగతో ||హా||
2. దీనబంధూ — దయాసింధూ — భక్తవరపాలా
భరవిహార — పన్నగశాయీ — పరమాత్మ
పచ్చకర్పూరా — పరిమళా ||హా||
3. ఏడుకొండలపైన — ఎంతో వెలసియుంటివి
విజయధరా — విజయపరిపాలా
వీరలక్ష్మీసమ్మత — రమణా — రమణా ||హా||

112

(పాడవేరాట్నమా — ప్రణవభారతగీతి) వలె.

ప|| హారతి — గొను — రమణా — అలమేలుమంగతో
అ|| అచ్యుతా గోవిందా — అభయప్రదాయకా ||హా||
1. దీనులపాలిటి — దిక్కు నీవేగాదే — శంఖచక్రాధర
సేవకోరితి — దేవదేవాహరీ — దివ్యాంబరధారీ ||హా||

2. కరుణారసాభరణ — కల్యాణగాత్రకా
కర్పూరహారతి — కరుణించు — కరివరద ||హా||
3. ఏడుకొండలపైన — వెలసిన శ్రీరమణా
ఎంతో నిను నమ్మితి — అంతరాత్మలోను
ఆనంద — శుభకర — వీరలక్ష్మీసహాస ||హా||

113

(ఇక సైనా - మానవేమిర - యీనాయకొలువు) వలె.

ప|| స్వీకరింపుము-హారతీ-శ్రీరమణా-శ్రీరమణా వెంకటరమణా
అ|| క్షేమాగు నిన్నే — వేడుచుంటిని
శ్రీలక్ష్మితోగూడి — శ్రీనివాసమూర్తి ||స్వీ||
1. అనాథనాథుడ — ఆర్తశరణ్యుడ
ఆదరింపుమయ్యా — ఆశ్రయించియుంటి ||స్వీ||
2. పద్మబాంధవ హరీ — ప్రాపుకోరియుంటి
పరమపురుషా — వరద — పద్మావతీనాథ ||స్వీ||
3. వితరణగుణాభరణా — నిజ జనసంరక్షకా
వీరలక్ష్మిసహాస — ఏడుకొండలవాసా ||స్వీ||

114

(శాంతములేక - సౌఖ్యములేదు) వలె.

ప|| పరమేశ్వరా - శంభో - పావనగుణధామా
అ|| పరిమళ హారతిదే - పార్వతీశ గొనుమా ||ప||
1. నందివాహనప్రియమా - చంద్రమౌళీశ్వరా
గంగాధరా - గౌరీమనోహరా ||ప||
2. మారేడుదళములతో - మరిమరిపూజింతు

మహాదేవ నేనా - మన్నన మనవక బ్రోవుమా ||ప||

3. వాసిగా విన - వళ్ళపురమున - వెలసినా
నీలకంఠేశ్వరా - పార్వతీమనోహరా ||ప||

4. భక్తదయాపరా - పన్నగాభూషణా
విశ్వనాథవిజయా - వీరలక్ష్మీసన్నుత ||ప||

115

(మారిమిత్తో గుంటూరున జనించిన - కువలయనేత్రివి గదమ్మ) వరస.

ప|| జలజనయన శ్రీ - చంద్రవనాళీశ్వర
జయహారతి - దయతో గొనుమా.

అ|| పశుపాలనా - పన్నగభూషణ - పగతవర్ధనితో గొనుమా ||జ||

1. అండపిండబ్రహ్మాండములను
నిండి పరమా - తాండవప్రియ వే
అనుదినమును నిను - వేడుచుంటిని
ఆదరముతో - దయజూడుమయా ||జ||

2. దేవతలాదిగ - నరులజనులకును - దేవాదిదేవుండవీవే
పశుపతీశ్వరా - శ్రీపార్వతీ - పాలింపు మోదయనిధే ||జ||

3. వాసిగాను పెద వళ్ళపురము ను
వెలసియుంటివి - పార్వతితో - రామలింగ
స్వామీ రక్షింపుమా - వీర లక్ష్మీ స్వామి నివాసా ||జ||

116

(శ్రీరఘురా - మనీ - సేవనే శాంతి) వరస.

ప|| గంగాధరా - గౌరీ - మ - నోహర

అ|| హారతి గైకొనుమా - అనుదినమును జయా ||గం||

1. పరమేశ్వరా - మమ్ము - పావనుల జేయుచున్న
పావనగుణధామా - భక్తదయాపరా ॥గ॥
2. కైలాసవాసా నీకు - కంజముఖి మది నమ్మితి
కర్పూరహారతి దే - కరుణాకర - యీశ్వరా ॥గ॥
3. వాసిగాను పినపళ్ళపురమందున - వెలసిన
నీలకంఠేశ్వరా - పార్వతీ మనోహరా ॥గ॥
4. విశ్వేశ్వరా విజయా - వీరలక్ష్మి సన్నుతా
వాసుకిభూషణా - వర్ణింపవశమా నిను ॥గ॥

117

(జాలమేల గోపాలకృష్ణ – నీ – లీలలు కనుగొన నాతరమా) వలె.

ప॥ జయహారతి - ఇదిగోను - విశ్వనాథ శ్రీ
అన్నపూర్ణ భ - వానితో జయ
అ॥ జయజయ శంకర - జయజయ శంభో
జయహారతి - దయతో గొనుమా ॥జ॥
1. గంగాజటధర - గౌరీశ్వరహార - గరళకంఠ మము
కరుణించు - కరుణాకర శ్రీ - కాశీవాసా - కంజముఖి మది
నమ్మితినీ ॥జ॥
2. నన్నజాజులా- నవపెంగలతో - సదాపూజించెద- సాంబశివా
దీనబాంధవా- నివ్యహారతి దే- కూరిమితో కృపజూడుము నన్నూ ॥జ॥
3. మార్కండేయేశ్వర - మునిజనపూజిత
సిద్ధేశ్వర జూడుము - నీలకంఠా
పరమేశ్వర శ్రీ - పార్వతీపతీ - ప్రార్థనవినీ - పాలింపుమయా ॥జ॥
4. నాగభూషణా - నందివాహన - చంద్రమౌళి-నా సేవగొను
దేవదేవ రావా - దాసపోషక- దాసురాలు వీరలక్ష్మి యిచ్చే ॥జ॥

118

(తార — వేణా — గోపా — బాలా) వలె.

ప॥ శంకరా - స్వప్రకాశాయ - చేకొనుమా - జయహారతి జే

అ॥ సర్వేశా - సాంబశివా - పరమేశ్వరి శ్రీ-పార్వతితో గూడి ॥శం॥

1. మునిజనసన్నుత - సుకంఠేశ్వర
చంద్రఖండధర - సేవగొను - సర్వాత్మ
సచ్చరిత - సత్కృపజూపుము - సర్వాధార ॥శం॥

2. గణలోలా - గౌరిమనోహర - గరళకంఠ శ్రీ-కరుణామయ
కైలాసపురవాసా — కరుణతో బ్రోవుము - గంగాజటధర ॥శం॥

3. త్రిమూర్తి రూపక — త్రిశూలపాణి
భవభయనాశన - పరమాత్మా - విశ్వేశ
విజయభవ - వీరలక్ష్మీనుత - విజయభవానితో ॥శం॥

119

(మంగళం — శుభమంగళం — నందనందన — నీకుమంగళం) వలె.

ప॥ జయహారతీ - ఇదేగొమ్మా - సరస్వతీ - సచ్చారిత్రీ

అ॥ సతతామిూ నీ-చరణములకు - శరణంటిని - కరుణింపుమా ॥జ॥

1. దయాంబుధి - దయజూపవే - నిన్నే నెఱనమ్మితినే
నీలవేణిరో - భక్తపోషణి - పరాకేల - గైకొనుమా ॥జ॥

2. సన్నజాజులా - చామంతులా - చాలగ నిన్నే పూజించెద
సంతతంబు నాయింటనుండుమా - ఈప్సితాఫల ప్రదాయినీ ॥జ॥

3. పద్మజానీ ప్రాణసఖి - పాలింపవే - పరమపావనీ
నీదుకరుణాకటాక్షముల్ - వీరలక్ష్మిపై - వీక్షింపవే ॥జ॥

120

(ఎవ్వారోరి బాలలార - ఎరిగింపుమా రాజాతోను) వలె.

ప॥ మంగళమిదే - గైకొను - మహాలక్ష్మిదేవిరో.

అ॥ మాధవురాణిరో - మారుసజననిరో ॥మం॥

1. మల్లెపూలతోటి నిన్ను - మగువరో పూజింతునమ్మ
సారసాక్షి - సన్నుతాంగి - చల్లానిదయను జూవవమ్మ ॥మం॥

2. పచ్చ సన్నెరులతో - నిత్యము నిను - సేవింతును
పద్మసంభవనిరో - పాదపద్మములకు ॥మం॥

3. విశ్వరక్షకునీసతీ - విజయసంరక్షకి
విన్నపంబు నాలకించి - వీరలక్ష్మి యిచ్చినా ॥మం॥

121

(తొలి నేజేసిన - పూజా ఫలము) వలె.

ప॥ జయజయ - హారతి - జనని - భవానీ

అ॥ జయహారతిగొను - దయతో పార్వతి ॥జ॥

1. అర్ధనారీశ్వరి - అంబ కాత్యాయని - పరమపావనమణి
బాలసుందరీ - రక్షింపవమ్మ - రాజరాజేశ్వరి ॥జ॥

2. నీచరణములకు - నిత్యమల్లెలతో - పూజించెదనమ్మ
పువ్వుబోణిరో
గరళకంఠునిసతి - గౌరిమాంపాహి - కనికరింపుమా - వీర
లక్ష్మి యిచ్చే ॥జ॥

122

(రామకృపాకర - రఘుకుల శేఖర) వలె.

ప॥ మంగళహారతీ - మహాలక్ష్మి గైకొనుమా

అ॥ మానినీమణిరో - మరువాక బ్రోవుమా ॥మం॥

1. కమలబాంధవీ - కల్యాణగాయనీ
కమలనులోచనీ - కరుణించుము మా - జననిరో ॥మం॥
2. మంగళస్వరూపిణి - మధురసుభాషిణి
మానససంచారిణీ - మనవాలకింపుమా ॥మం॥
3. రేఖవర్ధనములతో - రోజూన్రా జి చెద
లోపము లెంచకమ్మ - లోకసంరక్షిణీ ॥మం॥
4. జగదేకపూజిత - శరణంటి బ్రోవుమా
జననీ నీ పదములకు - వీరలక్ష్మి యిచ్చినా ॥మం॥

123

(నందనందనా - నను- బ్రోవుమా)వలె.

ప॥ మంగళం జయ - మంగళం - శుభమంగళం - మహాలక్ష్మికి
అ॥ మంగళం మాధవునిరాణికి - మంగళం శుభాంగికి ॥మం॥
1. నిత్యమల్లెలు - పచ్చగులాబిలు - నిత్యమా పూజింతు నే
నీరజాక్షి జాలమేలనె - నీకృపా జూపవమ్మ ॥మం॥
2. పద్మబాంధవీ - ప్రాపుగోరితి - పాలించి దయజూడవే
విజయలక్ష్మిరో - వీరలక్ష్మికి - విజయము లొసంగుమా ॥మం॥

124

(ఇక నేమందు - నే చెలియా)
లేక
(మంగళంబు-యదుపుంగవా) వలె.

ప॥ హారతి - యిచ్చెదను - సీతామహాలక్ష్మికి - శ్రీరామపత్నికి
అ॥ హారతి గొనవమ్మా - ఆనందరూపిణి
ఆదరింపవమ్మ - అనుదినము జయ ॥హా॥

1. పచ్చగులాబీలు - పారిజాతపూలతో
నిత్యము పూజించు - సిరిరాజపుత్రికి ||హా||
2. కురువేరు దమనాము - కుంకుమంతో పూజింతు
అచ్యుతునిరాణికి - మంగళరూపిణికి ||హా||
3. భూదేవిపుత్రికకు - పురుషోత్తమునిసతికి
వీరలక్ష్మినిబ్రోచు - విజయానందలక్ష్మికి ||హా||

125

(శదినాలందరు — జబ్బరీ—వయ్యారముగనృపతి.

ప|| తల్లీ - నీకిదే - హారతి - సీతమ్మతల్లీ - దేవినీకిదే - హారతి
అ|| మానసహంసంచారిణి - మంగళస్వరూపిణి
పొంగుచు నీపాదములకు - పూజించి యిచ్చేదా ||త||
1. పద్మనాభుని చేడెరో - పరమపావని లక్ష్మిరో
పచ్చలాహారతి నీకు - భక్తితోను ఇచ్చేదా ||త||
2. విష్ణునీ - వక్షంబునా - విమలముగ వసియించెడి
వినీలావేణిరో - వీరలక్ష్మిననుకాతా ||త||

126

(జయజయ - హారతీ — జననీ — పార్వతీ) వల.

ప|| మంగళహారతీ - మహాలక్ష్మి నీకూను
అ|| ఇందిరారమణుని - సుందరవదనాకు ||మం||
1. కమలదళానేత్రి - కల్యాణదాయకి
కమలగర్భునిసతి - కరుణించుమా జననీ ||మం||
2. లోకసంరక్షిణి - లోపము లెంచకుమా
ప్రాపుగోరితినమ్మ - పాలింపుమా జననీ ||మం||

3. దీనజనావనీ - దివ్యప్రభావినీ
వైకుంఠవాసినీ - వీరలక్ష్మి పోషణీ ||మం||

127

(సర్వమంగళనామా - సీతారామా) వలె.

ప॥ జయ హారతీ - దయతోగొను - భూజాతా - సీతా

అ॥ జనకపుత్రి - సచ్చరిత్రి - మాధవపత్నీ ||జ||

1. మనవిగొనుమా - మంగళాంగి - మారునిజననీ
పూజగైకొని - బ్రోవుమమ్మా - పూర్ణేందువదనా ||జ||

2. నిన్నె మదిని నమ్మియుంటినే - సిరజాక్షిరో
పద్మబాంధవీ - పరమపావనీ - పాలించుమమ్మా ||జ||

3. లోపములు మదినెంచకు - లోకమాతా సీతా
వీరలక్ష్మినన్నుదాంగి - విజయలక్ష్మిరో ||జ||

128

(బాలరావె - పూలనీవు - భూపాలమాలిని జూడుమా) వలె.

ప॥ కనకదుర్గ - నీకు జయా - కర్పూరహారతిదే

అ॥ కమలలోచని - కన్నతల్లి - కరుణజూపు - కాత్యాయనీ ||క||

1. పరమపావని భక్తపోషణి - పచ్చలాహారతిదే
భావమందు నీదు - పాదపూజచేసెదభక్తితో ||క||

2. దుర్గమాంబ - దురితహారిణి - మంగళస్వరూపిణీ
మానసానంచారిణీ నిన్ - మదిని నమ్మియుంటినీ ||క||

3. శారదాంబ - శక్తిరూపిణి - సద్గుణమణి బ్రోవుమా
నీలవేణీ - నిరుపమాన - నిత్యజయహారతీ ||క||

4. వాసిగా బెజవాడపురమున - వెలసియుంటివి కొండపై
దాసురాలగు వీరలక్ష్మిని - దయతోను రక్షింపుమా ||క||

129

(పూజను సేయరారె — పుండరీకాక్షునకు) వలె.

ప|| మంగళహారతిదే - మణి - మాణిక్యాంబకు

అ|| చంద్రమౌళీశ్వరుని - చేడరో గైకోనవే ||మం||

1. పరమపావనమణి - పద్మాక్షి శంకరీ
పచ్చకర్పూరంపు - పరిమళహారతీదే ||మం||

2. దేవదేవుని రాణి - దేవి మీనాక్షిరో
నారీశిరోమణి - నలినాక్షి - శ్రీపార్వతీ ||మం||

3. అర్ధనారీశ్వరీ — అంబ కాత్యాయని
వీరలక్ష్మీసన్నుత - విజయసంరక్షణి ||మం||

130

(చెలియ - యౌవనములో - చెండ్లను) వలె.

ప| హారతీ - గైకొనుమా - అంబ పర్వతవర్ధనీ

అ| శంభునిరాణి నినూ - సన్నుతి జేసెదనే ||హా||

1. మోక్షప్రదాయినీ - ముక్తి వేడితినమ్మా
మోదముతో నీకు — ముత్యాలహారతిదే ||హా||

2. రాజరాజేశ్వరీ - రాజితగుణమణి
రాకేందుబింబాననా - రక్షింపవే జననీ ||హా||

3. వాసిగ - వినవళ్ళపురమున వెలసిన - నీలకంఠునీ సతీ
అంబ శ్రీపార్వతీ ||హా||

4. నిఖిలలోకపావనీ - నిన్ను నెఱనమ్మితినీ
నీరజాదళనేత్రి - వీరలక్ష్మీసన్నుతా ||హా||

131

(ఎంతో వీదవాడవన్నా – గోపాలకృష్ణుడు) వలె.

ప॥ హారతి – గైకొనవే – గాయత్రీశ్వరీ

అ॥ అంబా త్రిపురసుందరీ ॥హా॥

1. హిమవంతునిపుత్రి – యీశ్వరునిసతిపత్ని
యీప్సితఫలములు – యిచ్చిరక్షింపవే ॥హా॥

2. పూర్ణేందువదనరో – పూజింతు చరణముల్
కరుణించి బ్రోవుమా – గానలోలా జననీ ॥హా॥

3. అన్నపూర్ణ నిన్ను – ఆశ్రయించియుంటిని
తారకనామప్రియా – కరుణతోను బ్రోవవే ॥హా॥

4. వాసిగపినపళ్ళపురమున – వెలసిన
నీలకంఠునిసతి – అంబ శ్రీపార్వతీ ॥హా॥

5. అఖిలలోకమాత – నిన్నే నమ్మితినమ్మ
వీరలక్ష్మి నయిచ్చె – విజయమంగళ జయము ॥హా॥

132

(రారా వేణుగోపా – బాలా – రాజితసద్గుణ – జయశీలా) వలె.

ప॥ చంద్రమౌళీశ్వరునిరాణి — చేకొనుమా — జయహారతి దే

అ॥ శాంతరూపిణీ — కల్యాణీ — హిమవంతునిపుత్రి – ఈశ్వరీ ॥చం॥

1. కుంకుమాక్షరు వేరులతోను — కుందరదన నిను పూజింతు
మురిబాతో – కృపజూపు – రాజితగుణమణి – రాజరాజేశ్వరీ ॥చం॥

2. దేవదేవి — దివ్యవాసిని – మంగళరూపిణి
మనవిగొని – కరుణించు — కల్యాణి — విజయహారతి —
వీరలక్ష్మినుత ॥చం॥

133

(ఇక నేమనమనే - చౌతాళ) వరు.

ప॥ హారతి - గైకొనుమా - అపర్ణా శివునికొమ్మ - అంబ శ్రీపార్వతీ

అ॥ అర్ధనారీశ్వరీ - ప్రార్థన వినవమ్మ

పచ్చలహారగతి - పరమపావని - దయతో ॥హా॥

1. శివదేవునిరాణి - దేవిమీనాక్షిరో

కాశీనాథప్రియా - దయతో నావేగమే ॥హా॥

2. నాసిక పినపళ్ళ - పురమున వాసిన

శంకరుని సతీ - హిమవంతుని పుత్రి ॥హా॥

3. నీలవేణిరో - విజయనగరరాణి

ఏలవే శార్వాణిరో - వీరలక్ష్మీమహేశ్వరీ ॥హా॥

134

(మంగళము -- ఆదితాళము) వరు.

ప॥ హారతియిదె గొనుమా - లావణ్యజగజ్జననీ - హైమవతిరో వేగా

అ॥ శంకరుని ప్రియసతి - శ్రీశారదాంబరో

చామంతిమల్లెలనే - చరణముల పూజిస్తు ॥హా॥

1. గజముఖునిజననిరో - కల్యాణకారిణి

కాంచిగజ్జెంపురమా - గరళకంఠునిరాణి ॥హా॥

2. విశ్వనాథునికొమ్మ - విజయనగరరాణి

వీరలక్ష్మీమాత - వినుతసుందరి వేగా ॥హా॥

135

(ఏమిర - పట్టాభిరామ - ఎందుకలిగినావుర) వరు.

ప॥ హారతీ - యిచ్చేద గైకొను - అంబగారీ - శాంకరీ

అ॥ శారదాంబ నీపదములకు - శరణమంటిని బ్రోవుమా ॥హా॥

1. అన్నపూర్ణభవాని - నిన్నూ - ఆశ్రయించియుంటినీ
ఆదరించి అభయమియ్యమ్మా - అమ్మా - విశాలాక్షిరో ||హా||
2. హిమవంతునిపుత్రికావో - తపస్విత్వాఫలదాయని
విశ్వనాథునిరాణిరో - నావిన్నపం బాలింపుమా ||హా||
3. వాసిగ - పసిడిపళ్ళహారములు - వేసియుంటివి పార్వతీ
నీలకంఠుని సఖియారో - వీరలక్ష్మీ పోషిణీ ||హా||

136

(వదినాలా - నమ్మరాదు గా - నమ్మరాదే - వదినలను) వలె.

ప|| జయహారతిదే - గైకొను - జగదేకమాత - పార్వతీ
అ|| ఆదిశక్తివితల్లి - అర్ధనారీశ్వరీ
ప్రార్థన వినుమమ్మ - పచ్చకర్పూరంపు ||జ||
1. మహితగుణమణి - మధురభాషిణి
మణిమాణిక్యాంబరో - మము వేగ బ్రోవుమా ||జ||
2. వాసిగ ద్రాక్షారామ - పురమున వెలసిన
భీమేశ్వరునిరాణి - శ్రీమాణిక్యాంబరో ||జ||
3. నీలవేణిరో - విజయసంరక్షిణీ
వీరలక్ష్మీనుతి - పరమపావనగుణి ||జ||

137

(చెలియ - యౌవనములో - చెండ్లను - ఆడుదమె) వలె.

ప|| బాలత్రిపురసుందరీ - పరమేశ్వరాని రాణీ
అ|| కొనుమిదే - హారతీ - కోరికలతోడనూ ||బా||
1. దోషములెంచకమ్మా - దోసిలొగ్గి వేడుచుంటి
విశ్వనాథునిదేవిరో - విన్నపం బాలింపుమా ||బా||

2. ఆనందసంధాయినీ - ఆదరింపవే తల్లీ
అతులితమహిమాన్వితవు - భక్తి నాకొసగుమమ్మా ॥బా॥
3. పర్వతవర్ధనీ - పాలింపవే జననీ
వీరలక్ష్మీపోషిణీ - నిజ జనసంరక్షిణీ ॥బా॥

138

(బాలరావే — పూలనీవు — భూపాలకాలిని జాడుమా) వలె.

ప॥ హారతీ - గైకొనుమా - అంబా - అన్నపూర్ణభాసిరో
అ॥ లోపములు మది నెంచకమ్మా - లోకపూజితపావనీ ॥హా॥
1. సత్యవాణి - సద్గుణామణి - సారసాదళలోచనీ
చల్లనీదయజూపవమ్మా - సత్యలోకనివాసినీ ॥హా॥
2 వాసిగా పినాకపురమున - వెలసినట్టివి - పార్వతీ
నీలకంఠునిసఖియరో - రామనామపిపాసినీ ॥హా॥
3. విశ్వనాథునిరాణిరో నా - విన్నపం బాలించుమా
వీరలక్ష్మీప్రసన్నతాంగీ - విశ్వనాథునిజననిరో ॥హా॥

139

(ఎంతో బీదవాడమ్మా - గోపాలుడు) వలె.

ప॥ కర్పూరహారతిదే - హిమగిరిబాలా - కరుణాతో గైకొనవే
అ॥ కైలాసవాసినీ - అంబ - కాత్యాయనీ
సాంబశివునిసఖియరో - నన్నుతిలకించద జననీ ॥క॥
1. రాజరాజేశ్వరీ - రాజీవలోచనీ
రాకేందువదనా మము - రక్షింపవే జననీ ॥క॥
2. పర్వతరాజకుమారీ — పరమమంగళగౌరీ
పాలించి బ్రోవుమా - పరమపావనజననీ ॥క॥

3. గులాబి కురుపేరు - కుంకుమతో పూజిస్తు
కూరిమితో కృపజూపుమా - కుమారునీజననీ ||క||
4. పీసీల వేణిరో - విజయసంరక్షణి
విన్నపం బాలింపుమా - వీరలక్ష్మియిచ్చే ||క||

140

(తగునా — బాలిచెందగా — నాతండ్రి — కన్యాదానమిచ్చితరియించు) వలె.

ప|| హారతి-గైకొనుమా-శ్రీఅల్వేలుమంగరో-రమణునిరాణిరో
అ|| హారతి - ఇదెగొనుమా - ఆనందరూపిణి
శ్రీనివాసునిచెంత - చేరియుండినలక్ష్మి ||హా||
1. పరమపావనామణి నీ - పాదపద్మములకు
భక్తితో పూజింతు - పరాకేలనమ్మా
పద్మసంభవనిరో - పాలించుమయతోను - పచ్చకర్పూరంపు ||హా||
2. మంగాపురవాసినీ - మామన పాలకింపుమా
మధురసుభాషిణి - మారునిజననిరో
మంగళనాయకి- మంగళమొసగుమా - మణిమయభూషణీ ||హా||
3. గోవిందునిసఖియరో - కోరిననగమిమ్మా
కోమలాపాణిరో సిన్ - కొనిచూడతరమానే
వీరలక్ష్మినుత - విజయా - జయలక్ష్మిరో ||హా||

141

(మంగళంబిదే — మాధవా — మురారే) వలె.

ప|| హారతివ్వారే — సావిత్రిదేవికి
అ|| హారతివ్వరారే - అతివలెల్ల మీరు

ఆనందరూపిణికి - అనుదినము జయ ||హా||

1. పరమమంగళాంగి - పద్మదళనేత్రి
పాలించే తల్లికీ - పచ్చాలహారతీ
పణతులారా మీరు - భక్తితోను జయ ||హా||

2 సత్యవంతునిపత్ని - సావిత్రికి - సద్గుణమణికి
సఖియలార మీరు- ముత్యాలహారతీ- ముదముతోను జయ ||హా||

3, నిఖిలజనావనీ - నిందుచంద్రముఖి
నిరుపమగుణనిధికి - నీలవేణులార - నీరాంజన జయ ||హా||

4. మంగళాంగి శ్రీ - మహిమగలతల్లి
మంగళహారతీ - మగువలారా - మీరు
వీరలక్ష్మిని బ్రోచే - విజయలక్ష్మి దేవికి ||హా||

142

(దొరకెనమ్మ — ఇన్న — దొంగమాచేతి లో) ఖరి.

ప|| హారతి - గొనవమ్మ - శ్రీలక్ష్మి - తులసెమ్మ
అ|| అద్యుతునిరాణి - అనుదినమ్మును జయ ||హా||

1, ఆశ్రయించియుంటి - అమ్మా - బృందావనీ
దురితాపహారిణీ - తులసి జగజ్జననీ ||హా||

2. వెన్నలు కొమ్మలు - పన్నె దళంబులతో
వెలయుచునుంటివి - వృక్షస్వరూపిణీ ||హా||

3. చేసితి నీపద - సేవకై సిరతము
చేకొని బ్రోవుమా - జలజనయనునిసతీ ||హా||

4 విజయసహోదరి - వైకుంఠ వాసిని
విన్నపంబాలింపు - వీరలక్ష్మియిచ్చే ||హా||

143

(ఏమిరా - పట్టాభిరామా - ఎందుకలిగినావురా) వలె.

ప॥ హారతీ - గైకొనవే - తులసీ - అమ్మ బృందావనీ

అ॥ అనుదినంబును నిన్ను - మాతో - ఆశ్రయించిపూజింపనే ॥

1. లోపములు మది నెంచకమ్మా - లోకపూజిత పావనీ
శరణు శరణు - నీకు జననీ - సేవయొసగి బ్రోవుమా ॥హా॥

2. నిత్యమూ - పూజింతునమ్మ - నీకృపవీక్షింపవే
నిత్యము - నీచరణభక్తి - నిరతమూ - నాకొసగవే ॥హా॥

3. రామ లక్ష్మీ నామములతో - రంజిల్లుచుంటివీ
పరమపావని నీపదములు - పన్నిటసేవించెదా ॥హా॥

4. మంగళప్రదాయినీ - మహిమగల తల్లివీ
మరువాక మముబ్రోవుమమ్మా - మాధవుని ప్రియసఖమరో ॥హా॥

5. వెన్నెలమల్లెలతో - పన్నదళంబులచే
వాసిగ విన్నా - వారింట్లో వర్ధిల్లుచుండుమా ॥హా॥

6. వృత్తస్వరూపిణివి - విజయసంరక్షణి
చిన్న పంచాలింపు - మమ్మా - వీరలక్ష్మీనన్నుతా ॥హా॥

144

(ఎవుడు కృప - గల్గునో - ఇనకులాతిలకా నీ) వలె.

ప॥ హారతి - యిచ్చేదా గైకొను - శ్రీరామా

అ॥ అతివసీతమ్మతో - అనుదినమును జయ ॥హా॥

1. రాతినాతిగ జేసి - రమణిని బ్రోచియు
శివునివిల్లువిరిచి - జనకుని మెప్పించి
జానకినిపెండ్లాడినా - జయజయరామునకు ॥హా॥

2. భార్గవుగర్వము - భంగముజేసిన

పరమకృపాకర - పద్మమాలాధరా
పాలించి బ్రోవుమా - పట్టాభిశ్రీరామా ||హా||

3. నీరజనాభ నీకు - నీరాంజనంబిదే
నిత్యమంగళరూపా - నీలమేఘశరీరా
వీరలక్ష్మీసమేత - విజయరాఘవరామా ||హా||

145

(ఘంటసాల - మాధవ - రెడ్డి - పత్సారంగి) వరె.

ప|| అమ్మా - సీతమ్మా - ఇదె హారతి - గొనుమా
అ|| అనయము - నిను వేడుచుంటి - ఆదరింపుమమ్మా ||అ||

1. దశరథరాము పత్ని - జనకజవరపుత్రి
కౌసలపుత్రి - కాపవమ్మా - కందర్పజననిరో ||అ||

2. నమ్మియుంటినమ్మ - నిన్ను - నారీమణిరో
జాగుసేయక - బ్రోవుమమ్మా - జానకమ్మారో ||అ||

3. పరమపావని - పద్మబాంధవి - పాలబడితినే
అభయమిచ్చి బ్రోవుమమ్మ - ఆదిలక్ష్మిరో ||అ||

4 తల్లి - సుగుణకల్పవల్లి - తడవుసేయకుమా
వీరలక్ష్మిని బ్రోవుమమ్మ - విజయలక్ష్మిరో ||అ||

146

(ఏల - గోపాల - ఈలీలా - పొరుగింట్లోకి) వరె.

ప|| బాలా - గోపాలక్రిష్ణ - పరమాత్మ - మురళీధరా
అ|| పచ్చ - కర్పు - రంపు - హార - తిదే ||బా||

1. భవదీయపదములను - భక్తితో సేవించెదను
ఘనుడవు - నను - కృపగనరా - కల్యాణగోపాల క్రిష్ణ ||బా||

2. నిర్మలరూప - నిన్ను - నిరతము నామదిని తలతు

నిరుపమకరుణాకర శ్రీ - నీలవర్ణ జాలమేల క్రిష్ణ ||బా||
3. ఎంతో నిను - నమ్మియుంటి - యాదవకులమణిభూషణ
యింకరినో బ్రోచినావు - యశోదానంద క్రిష్ణ ||బా||
4. మాధవ - మధుసూదనా - మంగళప్రదాయకా
జాతిపుష్పపూజలేలా - మనోపుష్పమర్పించెద క్రిష్ణ ||బా||
5 మునిజనపరిపాలకా - మోహనముని జీవరా
మ్రొక్కి వేడుచుంటినిరా - వీరలక్ష్మిసన్నుత క్రిష్ణ ||బా||

147

(సత్యభామా - కోపమేల ని - నిన్ను చాలా వేడెదను సఖి) వలె.

ప|| జయమంగళహారతి దే - గైకొను - జగదేక మోహనా క్రిష్ణా
అ|| వనహారువేల - భామామణులెల్ల - పాలించి యేలిన
పరమాత్మ - మురళీధర ||జ||
1. సనకసనందన - మునిజనసన్నుత - సర్వేశా
సత్యప్రియా - హరీ - సద్గుణభూషణా ||జ||
2. ఉత్తరగర్భములో - నున్న శిశువును గాచి
పాండవులను బ్రోచిన - భక్తదయానిధే ||జ||
3. రాధాహృదయలోలా - రాజగోపాబాలా
దీనాజనపరిపాలా - దివ్యమంగళమూర్తీ ||జ||
4. నిరుపమసౌందర్య - నిత్యానంద - మురారీ
వీరలక్ష్మిహృదయవాస - చిద్విలాసా ||జ||

148

(శ్రీపాండురంగస్వామీ - జాలైనలేదా - సాయి) వలె.

ప|| కర్పూరహారతి దే - గైకొనుము - సీతారామా
అ|| గైకొను - సీతారామా - కౌసల్యాసుకుమారా ||క||

1. పావనతారకనామా - పాలింపు దశావతారా
పరమాత్మ - కరుణాలోలా - పట్టాభిసీతారామా ||క||
2. కౌస్తుభమణిధర - కరుణింపు సీతానాథా
కాచియుంటినయ్యా - కల్యాణశ్రీరఘురామా ||క||
3. సాధుహృదయనివాసా సారసాక్ష - శౌరి - ముకుందా
సత్యపాలనా - మురారీ - సర్వేశ్వర - శ్రీరామా ||క||
4. మాయామానుషదేహా - మాధవ - మానరక్షణ
మతిగతి వేడుచుంటి - వీరలక్ష్మీసన్నుత రామా ||క||

149

(అబుతేరశివా - కానుమేరే - క్రిష్ణకనయ్యా) వలె.

ప|| వేవేగమే - రారా - వేవేగమే - రారా - నందబాల
మురళిక్రిష్ణయ్యా
అ|| జగదేకమోహనాకార - హారతిగొనరా ||వే||
1. కరిరాజవరదగోపాలా - భక్తవిలోలా
నిన్నేమదినీ - నమ్మితి - నీలవర్ణక్రిష్ణయ్యా
జాలమదేల - చేసెదవుర - గరుడవిహారా
కర్పూరహారతిదే - కరుణతో గొనరా ||వే||
2. గోపికామానసహార - గోకులబాలా
గోవర్ధనగిరిధారీ - కోమలహృదయా
తులసీవనమాలధరా - బృందావనలోలా
తుంబురగానలోలా - శృంగారక్రిష్ణయ్యా ||వే||
3. ప్రహ్లాదభయనివారవో - పావనమూర్తి - పరమాత్ముడ శ్రీ
కరుణాకర - ప్రార్థనవినుమా - దేవాదిదేవా - దీనబంధూ
ద్వారకవాసా - వీరలక్ష్మీసన్నుత శ్రీ - విజయగోపాలా ||వే||

150

(గజ్జెలందెలు - (శ్రీయ కృష్ణా — రార) వలె.

ప॥ హారతిగైకొనవేరా - క్రిష్ణా - ఆనంద మురళీలోలా
అ॥ ఎక్కడనుంటివి - ఎంతకి పిలచిన - రావేలా గోపాలా ॥హా॥

1. యమునాతీరమున కేగినావా - లేక - యాదవులయిండ్లనుంటివా
ఎక్కడనుంటివి తెలియకున్నదయ్యా - ఏలా జాలముకృష్ణా ॥హా॥
2. మందగిరి కేగినావా - లేక - మధురాపురికేతెంచితివా
మాధవగోవిందా - మంగళనామ ముడ - మానసమునాదయరావా క్రిష్ణా ॥హా॥
3. గోకులంబున కేగినావా - లేక - గోపికలతో నుంటివా
రాధామనోహర - రమ్యగుణాకర - రత్నాలహారతి గైకొనక్రిష్ణా ॥హా॥
4. వటపత్రశయనుడవై తీవా - లేక - వైకుంఠపురమున కేగితివా
వనమాలికాభరణా-వసుధసంరక్షక- వీరలక్ష్మీ మానసనుతక్రిష్ణా ॥హా॥

151

(జయ—జయ వైష్ణవి - దుర్గే— అంబా) వలె.

ప॥ జయజయ - హారతిగొనుమా — ఆ, ఆ, ఆ, క్రిష్ణా
అ॥ జయజయ - గోకులబాలా - క్రిష్ణా ॥జ॥

యదువంశకులదీపా- క్రిష్ణా - భూతహృదయనంతాపా క్రిష్ణా
వటపత్రదళశయనా - క్రిష్ణా - వామనరూపా - పావనక్రిష్ణా ॥జ॥
2. పూతనజీవితాపహారా - క్రిష్ణా- దుష్టకంసనంహారా - క్రిష్ణా
సృష్టినమ్మానసుధీరా-క్రిష్ణా- సుజనతోష-రాధాలోలా- క్రిష్ణా ॥జ॥
సామజగానాలోలా - క్రిష్ణా - శంఖచక్రగదధారీ - క్రిష్ణా
దీనదయాళో- దేవా- క్రిష్ణా- దేవదేవా- గోపబాలా-క్రిష్ణా ॥జ॥
4. ద్వారకాపురవాసా-క్రిష్ణా- దోషరహిత- కరుణాలోలా- క్రిష్ణా
యోగిమానసచోరా-క్రిష్ణా-వీరలక్ష్మీ హృదయవాసా క్రిష్ణా ॥జ॥

సమాప్తము

సరస్వతీ, రాజమండ్రి. ఇ. జి. 11 (22-12-47) 4640

శ్రీ భగవద్గీతా గర్భిత భావబోధిని

శ్రీ కోకా వెంకటరామానుజులు నాయుడుగారు రచించినది.

తెనుగులో, శ్రీమద్భగవద్గీతకు ఇంత చక్కని మహాభాష్యం మరొకటి లేదు. శ్రీ నాయుడుగారు భగవద్గీత అంతా చిరకాలం పారాయణ చేసీ, మననం చేసీ, మథించీ తాము తెలుసుకున్న గూఢార్థాలన్నీ లోకశ్రేయస్సుకోరి యీగ్రంథరూపంగా భద్రపరిచి మనకు ప్రసాదించారు. వారు ప్రతీ శ్లోకానికీ ముందు ప్రతిపదార్థం ఇచ్చారు. తరవాత ప్రశ్నోత్తరాల రూపంగానూ వివరణరూపంగానూ గూఢార్థాలన్నీ ఉల్లేఖించారు. ఈగ్రంథం పరిశీలించకుండా ఎవ్వరైనా సరే "మేము భగవద్గీత చదివాము" అనుకోడం సాహసం అనిపించుకుంటుంది. రాయలుసైజున 724 పేజీలూ, 16 పేజీల అవతారికా గల గొప్పగ్రంథం కాలికో బైండు చెయ్యబడ్డది. కాని వెలమాత్రం పరమ సులభం 6 - 0 - 0.

శ్రీ త్యాగరాజస్వామి కీర్తనలు

సంపాదకులు — ఘృతస్థానం నరసింహాభాగవతులవారు.

ఇందులో, మేళకర్త రాగాల వరసను 505 కీర్తనలూ, 19 పవ్వళింపు కీర్తనలూ వున్నాయి. ఘనరాగపంచకం కీర్తనలకుమాత్రం ముదట స్వరం చేర్చబడివుంది. తక్కిన కీర్తనలన్నీ మూలం మాత్రమే ముద్రించబడ్డాయి. కఠినపదాలకు అర్థమున్నూ తెలుపబడ్డది. 16 పేజీల శ్రీ త్యాగరాజస్వామి చరిత్ర గలదు. మొదట మేళకర్తరాగాల వరసనూ, చివర అకారాదిగానూ కీర్తనల సూచిక చేర్చబడ్డది. దళసరి కాగితాలు. చక్కని బైండు. వెల 5–0–0 మాత్రమే.

మంగళహారతులు, శ్రీకృష్ణసేవ.

శ్రీమతి కొచ్చెర్లకోట వీరలక్ష్మమ్మగారు రచించినవి.

ఈ రెండు పుస్తకాల్లోనూ స్త్రీల కందుబాటుగా ఉండే శైలిలో చక్కని మాదిరులలో 150 పాటలకు తక్కువకాకుండా ఉన్నాయి. అన్నీ భక్తిరసం ఉట్టిపడేవీ, శ్రీరామ, శ్రీకృష్ణుల సేవను తెలియచేసేవీని. దేనికదే వెల 1-0-0

☞ మా పుస్తకములు పేరుపడ్డ అన్ని బుక్ షాపులలోను ఈ ధరలకు దొరుకును.